aruhi
aruhi group
BBTV
BBTV TELUGU
BBTV NETWORK

www.mahaaprabha.com

నమస్తే
మహాప్రభ

ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ

తెలుగు దినపత్రిక

సోమవారం
5-10-2026
సంపుటి : 01 సంచిక : 194 పేజీలు : 08 వెల : ₹ 5/-

BESQATI
www.besqati.com
besqati.com
Contact : info@besqati.com

Published From RANGAREDDY,TELANGANA. తెలంగాణ NAMASTEY MAHAAPRABHA TGTEL/26/A0738 mahaaprabha.com Email : info@mahaaprabha.com

ఏషియన్ గేమ్స్.. ఒక్క గోల్డ్ గెలవని పాక్

- 85 పతకాలతో భారత్‌కు నాలుగో స్థానం
- ఒక్క స్వర్ణం కూడా గెలవలేకపోయిన పాకిస్థాన్
- పతకాల పట్టికలో పారుగు దేశాల పేలవ ప్రదర్శన
- రెండు రజతాలు, ఎనిమిది కాంస్యాలతో పాక్ 29వ స్థానం
- అఫ్గానిస్థాన్‌కు ఒక రజతం, రెండు కాంస్యాలు
- ఒక స్వర్ణంతో శ్రీలంకకు 28వ స్థానం
- రెండు కాంస్యాలతో నేపాల్‌కు 36వ ర్యాంకు
- ఒక్క కాంస్యంతో బంగ్లాదేశ్ 37వ స్థానానికి పరిమితం


03

మద్యపానంలో తెలంగాణ టాప్!

- తెలంగాణలో 15 ఏళ్లు పైబడిన పురుషుల్లో 43.9 శాతం మందికి అలవాటు
- జాతీయ సగటు 18.9 శాతమే
- పట్టణాల కంటే గ్రామాల్లోనే అధికంగా మద్యపానం
- గ్రామాల్లో 46.6 శాతం మంది మద్యం సేవిస్తున్నట్లు వెల్లడి
- పట్టణాల్లో మద్యం వినియోగం 36.3 శాతం
- రెండో స్థానంలో రాజస్థాన్.. మూడో స్థానంలో ఛత్తీస్‌గఢ్
- ఎన్ఎఫ్‌హెచ్ఎస్-6 సర్వే గణాంకాలపై చర్చ


03



దసరా సెలవులు ఖరారు

- పాఠశాలలకు 13 రోజులు, కాలేజీలకు 12 రోజులు
- పాఠశాలలకు అక్టోబర్ 10 నుంచి 22 వరకు మొత్తం 13 రోజుల సెలవులు
- జూనియర్ కాలేజీలకు అక్టోబర్ 10 నుంచి 21 వరకు 12 రోజుల పాటు సెలవులు
- అక్టోబర్ 23న స్కూళ్లు, 22న కాలేజీలు తిరిగి పునఃప్రారంభం
- సెలవులకు ముందు రోజే ముగియనున్న సమ్మేటివ్-1 పరీక్షలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:04అక్టోబర్ (మహాప్రభ).
తెలంగాణలోని విద్యార్థులకు దసరా పండుగ సెలవులను రాష్ట్ర విద్యాశాఖ ఖరారు చేసింది. 2026 విద్యా సంవత్సరానికి గాను పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు వేర్వేరుగా సెలవుల తేదీలను శనివారం ప్రకటించింది. ఈసారి పాఠశాలలకు 13 రోజుల పాటు, ఇంటర్మీడియట్ కళాశాలలకు 12 రోజుల పాటు దసరా సెలవులు రానున్నాయి. విద్యాశాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు అక్టోబర్ 10 నుంచి 22వ తేదీ వరకు 13 రోజుల పాటు సెలవులు ఉంటాయి. సెలవుల అనంతరం -మిగతా 3 లో


భవిష్యత్తులో తెలంగాణకు బీసీ సీఎం!

బీసీ నేత సీఎం అయ్యేందుకు రాహుల్, రేవంత్ మద్దతు



- బీసీల హక్కుల కోసం కాంగ్రెస్ పోరాటం
- బీసీలకు రావాల్సిన వాటా సాధించి తీరుతాం
- అవసరమైతే హక్కుల కోసం గట్టిగా పోరాడతాం
- కులగణనకు రాహుల్‌గాంధీ ప్రాధాన్యం
- క్యాబినెట్ విస్తరణలో బీసీలకు తగిన ప్రాధాన్యం
- ఎమ్మెల్సీ, కార్పొరేషన్ పదవుల్లోనూ అవకాశం
- శంషాబాద్ సమావేశంలో టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ వ్యాఖ్యలు

హైదరాబాద్, 04అక్టోబర్ (మహాప్రభ).
తెలంగాణలో భవిష్యత్తులో బీసీ వర్గానికి చెందిన నేత ముఖ్యమంత్రి అవుతారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీ నేత ముఖ్యమంత్రి అయ్యేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పూర్తి మద్దతు ఇస్తారని పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ఓబీసీ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం శంషాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ ముఖ్యమంత్రి అంశంపై మహేశ్‌కుమార్‌గౌడ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశాయి. బీసీల హక్కుల సాధన, కులగణన కోసం రాహుల్‌గాంధీ గట్టిగా పోరాడుతున్నారని మహేశ్‌కుమార్‌గౌడ్ -మిగతా 3 లో


03

ఐఎండీ వెదర్ అలర్ట్..
ఈ రాష్ట్రాల్లో వర్షాలు


- అక్టోబర్ 4 నుంచి 10 వరకు నిపలు రాష్ట్రాల్లో వానలు
- ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు
- ఉత్తరాది రాష్ట్రాల్లో గంటకు 60 కి.మీ. వేగంతో గాలులు
- ఢిల్లీ, పంజాబ్, యూపీ, హరియాణాలో వర్ష సూచన
- ఈశాన్య రాష్ట్రాల్లో అక్టోబర్ 5 నుంచి 10 వరకు వానలు
- తెలంగాణ సహా దక్షిణాది రాష్ట్రాల్లో అక్టోబర్ 4--6 మధ్య వర్షాలు

కష్టాల్లో భారత్‌కు రష్యా అండగా నిలిచింది

- భారత్ భద్రతకు ముప్పు వచ్చినప్పుడు రష్యా మద్దతు
- 1950ల నుంచి కొనసాగుతున్న భారత్--రష్యా బంధం
- పాకిస్థాన్‌కు అమెరికా మద్దతును గుర్తుచేసిన జైశంకర్
- 1971 యుద్ధంలో భారత్‌కు రష్యా అండగా నిలిచిందని వెల్లడి
- రష్యా నుంచి చమురు కొనుగోలును సమర్థించుకున్న భారత్
- దేశ ప్రయోజనాలే తమకు ముఖ్యమని స్పష్టీకరణ
- ఉక్రెయిన్ యుద్ధానికి దౌత్య మార్గంలో ముగింపు పలకాలి
- న్యూఢిల్లీలో మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్‌లో వ్యాఖ్యలు

1950 తర్వాత పలు కీలక పరిణామాల్లో పాకిస్థాన్‌కు ప్రపంచ దేశాలు మద్దతుగా నిలిచినా.. రష్యా మాత్రం భారత్ వైపే నిలిచిందని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. 1971 భారత్-పాకిస్థాన్ యుద్ధ సమయంలో అమెరికా పాకిస్థాన్‌కు మద్దతుగా యుద్ధ నౌకను పంపిన విషయాన్ని గుర్తుచేస్తూ.. ఆ సమయంలో రష్యా భారత్‌కు అండగా నిలిచిందని వివరించారు. దేశ ప్రయోజనాలే ప్రాధాన్యంగా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నామని, ఉక్రెయిన్ యుద్ధానికి చర్చలు, దౌత్య మార్గాల ద్వారా శాంతియుత పరిష్కారం లభించాలని ఆకాంక్షించారు. దిల్లీలో ఆదివారం జరిగిన మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్‌లో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు.


03



03

ఇన్‌ఫెక్షన్లతో ఏటా 1.9 లక్షల
క్యాన్సర్ కేసులు!

- భారత్‌లో కొత్త క్యాన్సర్ కేసులపై డబ్ల్యూహెచ్‌వో అధ్యయనం
- 2024లో 15.62 లక్షల కొత్త కేసులు నమోదైనట్లు అంచనా
- 12 శాతానికి పైగా కేసులకు ఇన్‌ఫెక్షన్లతో సంబంధం
- క్యాన్సర్‌కు కారణమయ్యే 12 రకాల ఇన్‌ఫెక్షన్ కారకాల గుర్తింపు
- భారత్‌లో ప్రధాన కారణంగా హెచ్‌పీవీ
- డబ్ల్యూహెచ్‌వోకు చెందిన ఐఏఆర్‌సీ అధ్యయనంలో వెల్లడి

కరువు నివారణలో ప్రభుత్వం
వైఫల్యం

కృష్ణాజలాలు చంద్రబాబుకు గిఫ్ట్ ప్యాక్

- కరువుతో రైతులు అల్లాడుతున్నా పట్టించుకోవడం లేదు
- కోటి 20 లక్షల ఎకరాల్లో పంటలకు ముప్పు
- కరువుపై ప్రత్యేక కేబినెట్ సమావేశం నిర్వహించాలి
- నవంబర్ వరకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వాలి
- భూగర్భజలాలు 20 మీటర్ల లోతుకు పడిపోయాయి
- నేరెళ్ల బాధితులను కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసం చేస్తున్నాయి
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆరోపణలు



హైదరాబాద్, 04అక్టోబర్ (మహాప్రభ).
రాష్ట్రంలో రైతులు, ప్రజలు కరువుతో అల్లాడుతుంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అచేతన స్థితిలో ఉన్నారని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత విమర్శించారు. కరువును ఎదుర్కోవడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. మహబూబ్ నగర్ బిడ్డను అని చెప్పుకునే రేవంత్‌రెడ్డి.. తన గురువు చంద్రబాబు -మిగతా 3 లో


03

మహిళలను కించపరిచే
వారికి ఓటేయొద్దు

- డీఎంకే, మిత్రపక్షాలపై తమిళనాడు సీఎం విజయ్ ఆగ్రహం
- టీవీకే అభ్యర్థి సత్యభామకు మద్దతుగా ప్రచారం
- స్టాలిన్ వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం
- మహిళలను అవమానించడం సరికాదని హితవు
- రాజకీయ లబ్ధి కోసమే ఈ విమర్శలు చేయలేదని స్పష్టీకరణ
- తన గురించి ఏం మాట్లాడినా భరిస్తానని వ్యాఖ్య
- మహిళలపై అనుచిత వ్యాఖ్యలను సహించబోనని హెచ్చరిక
- ధారాపురం ఉప ఎన్నికల ప్రచారంలో వ్యాఖ్యలు




యాసంగిపైనా ఎల్‌నినో ప్రభావం

- సాగుపై రైతుల్లో తీవ్ర ఆందోళన
- వర్షాల్లేక తగ్గిన భూగర్భ జలాలు
- తగ్గిన సాగు .. పెరిగిన ధరలు

హైదరాబాద్, 04అక్టోబర్ (మహాప్రభ).
ఎన్నడూ లేనంతగా నైరుతి రుతుపవనాలు నిరాశపర్చడం, వానకాలం సీజన్ పూర్తికావడం, ఎల్ నినో ప్రభావం కొనసాగుతుండటంతో యాసంగి సాగుపై రైతుల్లో ఆందోళన నెలకొన్నది. వర్షాలు పూర్తిగా కనుమరుగు కావడంతో రానున్న రోజులు ఎలా ఉంటాయని భయాందోళన చెందుతున్నారు. 'ఎల్ నినో' ప్రభావం వచ్చే మార్చి వరకు ఉంటుందని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరించిన క్రమంలో పంటల దిగుబడిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారురాష్ట్రంలో వానకాలం ముందు నుంచే ఎల్ నినో ప్రభావం తీవ్రంగా పడింది. గడిచిన నాలుగు నెలల్లో -మిగతా 3 లో

105 ఘటనలైతే.. 8 మందిపైనే కేసులా?

-అయోధ్య రామాలయ విరాళాల చోరీపై లెక్కలేనన్ని ప్రశ్నలు



అయోధ్య:04అక్టోబర్ (మహాప్రభ).

అయోధ్య రామాలయ విరాళాల చోరీకి సంబంధించిన దర్యాప్తుపై కాంగ్రెస్ పలు ప్రశ్నలు సంధించింది. ఆలయ విరాళాల చోరీకి సంబంధించి సీసీటీవీ ఫుటేజీలో 105 ఘటనలు కనిపించాయని, అయితే కేవలం ఎనిమిది మందినే నిందితులుగా పేర్కొనడంపై ఆ పార్టీ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో స్వతంత్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేసింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం చోరీకి సంబంధించిన వీడియో జూన్ 4న రామ మందిర ట్రస్ట్ మాజీ ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్‌కు చేరింది.జూన్ 5న సీసీటీవీ ఫుటేజీని పరిశీలించారు. అయితే ఎఫ్ఐఆర్ మాత్రం జూన్ 25న నమోదైంది. ఈ 21 రోజుల వ్యవధిలో ఏం జరిగిందో దేశ ప్రజలకు వివరించాలని రమేశ్ డిమాండ్ చేశారు. చంపత్ రాయ్, ట్రస్ట్ సభ్యుడు అనిల్ మిశ్రాలను సాక్షులుగా మాత్రమే ఎందుకు పరిగణిస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటివరకు రూ.79.85 లక్షలు మాత్రమే రికవరీ కావడంపైనా కాంగ్రెస్ ప్రశ్నలు లేవనెత్తింది.పూర్తి వాస్తవాలు వెలుగులోకి రావాలంటే సుప్రీంకోర్టు పర్యవేక్షణలో స్వతంత్ర దర్యాప్తు జరగాలని ఆ పార్టీ డిమాండ్ చేసింది.

ఫ్లైదుబాయ్ విమానాన్ని కూల్చేసేందుకు కుట్ర!

విచారణలో అంగీకరించిన కో-పైలట్ హమామ్



న్యూఢిల్లీ, 04అక్టోబర్ (మహాప్రభ).

టెల్ అవీవ్‌కు వెళుతున్న ఫ్లైదుబాయ్ విమానాన్ని ఇజ్రాయెల్ భూభాగంలో కూల్చివేసేందుకు తాను పన్నిన కుట్రను అందులోని సహ-పైలట్ హమామ్ అల్-హమ్మమీని యూఏఈ అధికారుల విచారణలోఅంగీకరించినట్లు వార్తలు వస్తున్నాయి. హీబ్రూ మీడియా సంస్థ ఇజ్రాయెల్ హాయోమ్‌లో వచ్చిన కథనం ప్రకారం విచారణ సమయంలో అల్-హమ్మమీ ఇజ్రాయెల్‌లోని ఒక భూతల లక్ష్యాన్ని విమానంతో ఢీ కొట్టాలని భావించినట్లు అంగీకరించాడు.ఇటువంటి చర్యకు పకడ్బందీ ప్రణాళిక, లాజిస్టికల్ సహకారం అవసరమని, అలాగే ఏదైనా ఉగ్రవాద సంస్థ నుంచి వెలుపలి సహాయం అంది ఉండవచ్చని వివిధ నిఘా సంస్థలు భావిస్తున్నాయి. దర్యాప్తులో ఒక ఇజ్రాయెల్ దర్యాప్తు బృందం కూడా చేరిందని ఆ కథనం పేర్కొంది. అల్-హమ్మమీ అత్యవసర పరిస్థితుల్లో వాడే గొడ్డలితో కెపట్?టన్ స్మిత్ మచ్చర్‌పై దాడి చేసి, విమాన నియంత్రణ వ్యవస్థలను తన ఆధీనంలోకి తీసుకోవడానికి ప్రయత్నించాడని దర్యాప్తులో తేలిందని యూఏఈ తెలిపింది.

భర్త కావాలి...ఎలా ఉండాలంటే..

గూగుల్ ఫామ్‌లో ప్రశ్నావళి

అమెరికా యువతి వినూత్న ప్రకటన



న్యూయార్క్, 04అక్టోబర్ (మహాప్రభ).

అందరిలానే తాను కూడా ఎవరినో ప్రేమించి, పెండ్లి చేసుకుంటే ఏం వెరైటీగా ఉంటుంది అని భావించిన అమెరికాకు చెందిన ఒక యువతి ఒక వినూత్న మార్గాన్ని ఎంచుకుంది. ఉద్యోగ ఖాళీ తరహాలో ఆమె ఆన్‌లైన్‌లో 'మొగుడు కావాలి' అని ఒక ప్రకటన ఇచ్చింది. న్యూయార్క్ పోస్ట్ కథనం ప్రకారం.. అప్పటికే డేటింగ్ యాప్స్ లాంటి వాటి ద్వారా తోడు కోసం వెతికి కాలాన్ని వృథా చేసుకుని విసిగి వేసారిన ఎరిన్ పాటర్సన్ అనే యువతి వినూత్నంగా ఒక గూగుల్ ఫామ్‌ను రూపొందించింది.దానిలో ఆమె తనకు కావాల్సిన భర్త గురించి ప్రశ్నలను ఉంచింది. 'నేను ఒక అందమైన, తెలివైన, సహృదయం గల, కాఫీ /డిన్నర్ చేస్తూ మంచి సంభాషణలు ఆస్వాదించే వ్యక్తి కోసం చూస్తున్నా' అని పేర్కొంది. ఆ ఫాంలోని ప్రశ్నావళిలో దరఖాస్తు చేయబోయే వ్యక్తి వృత్తిపరమైన సంబంధాలు, కెరీర్ లక్ష్యాలు, సంబంధాల పట్ల అంచనాలకు సంబంధించిన ప్రశ్నలు ఉన్నాయి. అంతేకాక దరఖాస్తుదారుడి వృత్తిపరమైన లక్ష్యాలు, అతడి రోజువారీ దినచర్య, వ్యాయామ విధానాలు, పెండ్లిపై, కుటుంబంపై అతడి అభిప్రాయాలకు సంబంధించిన ప్రశ్నలు కూడా ఉన్నాయి. ఆమె ప్రకటనకు అనూహ్య స్పందన వచ్చింది. ఆమెను పెండ్లాడటానికి పలువురు క్యూ కట్టారు. ఇప్పటివరకు ఆమెకు 240 దరఖాస్తులు వచ్చాయి. ఇది వినూత్నమైన ఆలోచన అని పలువురు నెటిజన్లు ప్రశంసించారు.

ఆయుర్దాయంలో భారత్ కంటే బంగ్లాదేశ్ ముందంజ!

- -భారతీయుల సగటు ఆయుర్దాయం 71 ఏళ్లు
- -పాకిస్థాన్ కంటే భారత్‌లో అధిక జీవితకాలం
- -బంగ్లాదేశ్‌లో సగటు ఆయుర్దాయం 72.2 ఏళ్లు
- -పాకిస్థాన్‌లో 68.2 ఏళ్లుగా నమోదు
- -2023 గణాంకాలను వెల్లడించిన డబ్ల్యూహెచ్‌వో
- -బంగ్లాదేశ్‌తో పోలిస్తే భారత్ 1.2 ఏళ్లు వెనుక
- -దక్షిణాసియా దేశాల మధ్య జీవితకాలంలో వ్యత్యాసాలు
- -ఆరోగ్య పరిస్థితులపై దృష్టి సారిస్తున్న గణాంకాలు



న్యూఢిల్లీ:04అక్టోబర్ (మహాప్రభ).

భారతీయుల సగటు ఆయుర్దాయం పెరిగినప్పటికీ, పొరుగు దేశమైన బంగ్లాదేశ్‌తో పోలిస్తే భారత్ వెనుకబడి ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) గణాంకాల ప్రకారం.. 2023లో భారత్‌లో జన్మించిన శిశువు సగటున 71 ఏళ్లు జీవించే అవకాశం ఉంది. ఇదే సమయంలో పాకిస్థాన్‌లో సగటు ఆయుర్దాయం 68.2 ఏళ్లుగా ఉండగా, బంగ్లాదేశ్‌లో 72.2 ఏళ్లుగా నమోదైంది. ఈ గణాంకాల ప్రకారం పాకిస్థాన్‌తో పోలిస్తే భారతీయుల సగటు జీవితకాలం 2.8 ఏళ్లు ఎక్కువగా ఉంది. అయితే బంగ్లాదేశ్‌తో పోలిస్తే భారత్ సుమారు 1.2 ఏళ్లు వెనుకబడి ఉంది. మూడు దేశాల మధ్య జీవనకాలంలో ఉన్న ఈ వ్యత్యాసాలు ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం, పారిశుద్ధ్యం, వైద్య సేవల అందుబాటు వంటి అంశాల ప్రాధాన్యాన్ని గుర్తుచేస్తున్నాయి. సగటు ఆయుర్దాయం అనేది ఒక నిర్దిష్ట సంవత్సరంలో నమోదైన మరణాల పరిస్థితుల ఆధారంగా, అప్పుడే పుట్టిన శిశువు సగటున ఎంతకాలం జీవించవచ్చో అంచనా వేసే సూచిక. ఇది ప్రతి వ్యక్తి తప్పనిసరిగా అంతకాలం జీవిస్తారని చెప్పే గణాంకం కాదు. వ్యక్తిగత ఆరోగ్యం, జీవనశైలి, పరిసరాలు, వైద్య సదుపాయాలు తదితర అంశాల వల్ల వాస్తవ జీవితకాలం మారవచ్చు. భారత్ పాకిస్థాన్ కంటే మెరుగైన స్థితిలో ఉన్నప్పటికీ, బంగ్లాదేశ్ కంటే వెనుకబడటం గమనార్హం. ప్రజారోగ్య సేవలను మరింత బలోపేతం చేయడం, తల్లి--శిశు ఆరోగ్యంపై దృష్టి పెట్టడం, పోషకాహార లోపాలను తగ్గించడం, వ్యాధులను ముందుగానే గుర్తించి చికిత్స అందించడం వంటి చర్యలు ఆయుర్దాయం పెరుగుదలకు దోహదపడతాయి. దక్షిణాసియా దేశాల మధ్య ఈ గణాంకాలు ఆరోగ్య రంగంలో సాధించిన పురోగతిని, ఇంకా మెరుగుపరచాల్సిన అంశాలను పరిశీలించేందుకు ఉపయోగపడతాయి.

ఆరు నెలల్లో బెంగాల్‌లో యూసీసీ అమలు!

- ఆరు నెలల్లో ఉమ్మడి పౌర స్మృతి అమలు చేస్తాం
- లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్ నిరోధానికి చట్టాలు
- పశ్చిమ బెంగాల్ సీఎం సువేందు అధికారి వెల్లడి
- రాష్ట్ర సాంస్కృతిక గుర్తింపును కాపాడటమే లక్ష్యం
- జాతీయ భద్రత బలోపేతానికి చర్యలు
- ఎన్నికల మేనిఫెస్టోలో యూసీసీ అమలుపై బీజేపీ హామీ
- సిట్టింగ్ న్యాయమూర్తి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు
- మత మార్పిడులను అరికట్టేందుకు కఠిన చట్టాలు



కోల్‌కతా 04అక్టోబర్ (మహాప్రభ).

పశ్చిమ బెంగాల్‌లో ఆరు నెలల్లోగా ఉమ్మడి పౌర స్మృతిని (యూసీసీ) అమలు చేస్తామని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి తెలిపారు. అలాగే లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్‌లకు వ్యతిరేకంగా చట్టాలు తెస్తామని వెల్లడించారు. ఆదివారం నాడు కోల్‌కతాలో జరిగిన విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ ఈ విషయాలు చెప్పారు. జాతీయ భద్రతను బలోపేతం చేయడం, రాష్ట్ర సాంస్కృతిక గుర్తింపును కాపాడటం ఈ చర్యల లక్ష్యమని ఆయన తెలిపారు. 2026 అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీ తన మేనిఫెస్టోలో యూసీసీ అమలును చేర్చింది. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోగా దీన్ని అమలు చేస్తామని పార్టీ హామీ ఇచ్చింది. ఇందులో భాగంగా సిట్టింగ్ న్యాయమూర్తి నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లోనే యూసీసీ బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ బహిరంగ సభ వేదిక మీది నుంచి మీకు మాట ఇస్తున్నాను.. ఉత్తరాఖండ్, గుజరాత్ తర్వాత త్వరలోనే పశ్చిమ బెంగాల్‌లో కూడా యూసీసీ అమలు చేస్తామని చెప్పారు. ఆరు నెలల్లోగా యూసీసీ అమలు చేసి చూపిస్తామన్నారు. కఠినమైన చట్టాలను తీసుకురావడం ద్వారా లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్, మత మార్పిడులను అరికట్టడానికి కృషి చేస్తానని వెల్లడించారు. ఎన్నో ఆశలతో, సుదీర్ఘ 50 ఏళ్ల తర్వాత జాతీయవాద ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చారు. ఆ ఆశలు వృథా కావని స్పష్టం చేశారు.

జ్ఞానేశ్‌పై చల్లారని నిరసన

జంతర్ మంతర్‌వైపు వెళ్లేందుకు నిరసనకారుల యత్నం

పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత



న్యూఢిల్లీ 04అక్టోబర్ (మహాప్రభ).

కేంద్ర ఎన్నికల సంఘం చీఫ్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేపట్టిన నిరసనలు ఆదివారం మూడో రోజు కూడా కొనసాగాయి. జంతర్‌మంతర్ వైపు వెళ్లకుండా బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఏఐఎన్ఏ అధ్యక్షురాలు నేహా బోరా ఓ సందర్భంలో బారికేడ్లపైకి ఎక్కేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు.ఈ క్రమంలోనే పోలీసులకు, విద్యార్థులకు తోపులాట జరిగింది. అనంతరం నిరసనకారులు జంతర్‌మంతర్‌వైపు కదిలారు. ఆదివారం ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో కూడాజ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా జంతర్ మంతర్‌వైపు ఆ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున కదిలారు. కొద్దిసేపు పోలీసులకు, ఆప్ కార్యకర్తలకు మధ్య వాగ్వాదం, తోపులాట జరిగాయి. నిరసన కారులను నియంత్రించేందుకు పోలీసులు యాక్షన్ ఫోర్స్‌ను రంగంలోకి దించారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

బీజేపీ ఆయుధం సీఈసీ జ్ఞానేశ్

అధికారంలోని బీజేపీకి ప్రధాన ఎన్నికల కమిషర్ జ్ఞానేశ్ కుమార్ ఒక ఆయుధమని శివసేన (యూబీటీ) ఆరోపించగా, మహారాష్ట్రలో చేపట్టిన 'సర్'ను వెంటనే రద్దు చేయాలని ఎంఎన్ఎస్ నేత రాజ్ ఠాక్రే డిమాండ్ చేశారు. జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ఠాక్రే సోదరులు సంయుక్తంగా ఆదివారం ముంబైలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, ఎన్సీపీ (ఎస్పీ) కేడర్ కూడా భాగస్వాములయ్యారు.

భవిష్యత్తులో దేశంలో నిర్వహించే ఏ ఎన్నికనైనా బ్యాలెట్ పేపర్ విధానంలోనే నిర్వహించాలని రాజ్ ఠాక్రే డిమాండ్ చేశారు. దేశంలో అక్రమంగా నివసిస్తున్న బంగ్లా దేశీయులను సర్ ద్వారా తొలగించాలని భావిస్తే ఇంతవరకు అక్రమంగా నివసిస్తున్న ఎంతమంది బంగ్లా దేశీయులను గుర్తించారని ఉద్ధవ్ ఠాక్రే ప్రశ్నించారు. రాహుల్ గాంధీ చాన్నాళ్లుగా దేశంలో జరిగిన ఓట్ల చోరీ గురించి ఆరోపిస్తున్నారని, దానికి సంబంధించిన ఆధారాలను కూడా ఆయన చూపారని కాంగ్రెస్ నేత తోరట్ పేర్కొన్నారు.

సీఈసీ జ్ఞానేశ్‌పై కేరళలో విజిలెన్స్ విచారణ

ప్రస్తుత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ కేరళ రాష్ట్ర పీడబ్ల్యూడీ కార్యదర్శిగా ఉన్న కాలంలో కేఎస్‌టీపీ రోడ్డు ప్రాజెక్టుకు సంబంధించిన అవినీతి ఆరోపణలపైన, అలాగే 2006లో ఆ పనులతో సంబంధం ఉన్న మలేషియా సివిల్ ఇంజనీర్ మరణంపైన ప్రాథమిక విజిలెన్స్ విచారణకు కేరళ హోం మంత్రి రమేశ్ చెన్నితల ఆదేశించారు. 2006లో జ్ఞానేశ్ కుమార్‌పై నిర్వహించిన ప్రాథమిక విజిలెన్స్ విచారణకు సంబంధించిన ఫైళ్లను కేరళ హోంశాఖ తెప్పించుకున్న కొన్ని రోజులకే ఈ పరిణామం చోటుచేసుకుంది. జ్ఞానేశ్‌పై విచారణ జరపాలని కోరుతూ కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(కేపీసీసీ) నాయకుడు మలయంకీళు వేణుగోపాల్ శనివారం ఫిర్యాదు చేసిన తర్వాత చెన్నితల తాజా విచారణకు ఆదేశించినట్టు అధికార వర్గాలు తెలిపాయి. జ్ఞానేశ్‌పై తదుపరి చర్యల గురించి ఆలోచించే ముందు ప్రాథమిక విచారణ చేపట్టాలని విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్ బ్యూరో(వీఏసీబీ)ను ఆదేశించినట్టు వర్గాలు చెప్పాయి. తాను ఆ ఫిర్యాదును పరిశీలించానని, ఆ ఆరోపణల్లో ప్రాథమికంగా వాస్తవం ఉందని గుర్తించానని విలేకరులతో మాట్లాడుతూ చెన్నితల తెలిపారు. విజిలెన్స్ ద్వారా సమగ్ర విచారణ జరపడం అవసరం అని నేను బలంగా విశ్వసిస్తున్నాను అని ఆయన అన్నారు. సమగ్ర విచారణకు చట్టపరమైన చర్యలు చేపట్టాలని విజిలెన్స్ డైరెక్టర్ మనోజ్ అబ్రహంను ఆదేశించే ముందు తాను ముఖ్యమంత్రి వీడీ సతీశన్‌తో మాట్లాడానని కూడా ఆయన తెలిపారు.

ఎన్‌టీఏ, ప్రభుత్వ అధికారులకు సీబీఐ క్లీన్‌చిట్?

నీట్ పేపర్ లీక్ కేసులో త్వరలో తుది చార్జ్‌షీట్!



న్యూఢిల్లీ, 04అక్టోబర్ (మహాప్రభ).

నీట్-యూజీ 2026 ప్రశ్న పత్రం లీక్ కేసులో సీబీఐ వారం రోజుల్లో తన రెండవ, తుది చార్జ్‌షీట్‌ను దాఖలు చేయనున్నది. ఈ కేసులో కేంద్ర ప్రభుత్వాన్ని కాని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) అధికారులను కాని నిందితులుగా సీబీఐ పేర్కొనబోదని మీడియా కథనాలు పేర్కొన్నాయి. నిందితులలో ఎన్‌టీఏ నియమించిన సబ్జెక్ట్ నిపుణులు, కోచింగ్ సెంటర్ నిర్వాహకులు, మధ్యవర్తులు, అభ్యర్థులు మాత్ర మే ఉంటారు.ఈ కేసులో రాజస్థాన్, హర్యానా, మహారాష్ట్రలకు చెందిన 13 మందిని సీబీఐ ఇప్పటివరకు అరెస్టు చేసింది. వీరిని ప్రధాన నిందితులుగా కూడా పేర్కొంది. సీబీఐ తన మొదటి చార్జ్‌షీట్‌ని జూలై 28న దాఖలు చేసింది. ఇతర కుట్రదారుల పాత్రపై దర్యాప్తును కొనసాగిస్తున్నట్టు సీబీఐ అప్పట్లో పేర్కొన్నది. సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లేబోరేటరీ(సీఎఫ్ఎస్ఎల్), గవర్నమెంట్ ఎగ్జామినర్ ఆఫ్ క్వశ్చన్ డాక్యుమెంట్స్(జీఈక్యూడీ), ఢిల్లీ విశ్వవిద్యాలయ నిపుణుల నుంచి అభిప్రాయ నివేదికల కోసం సీబీఐ ఎదురుచూస్తున్నది. సీబీఐ దాఖలు చేసిన మొదటి చార్జ్‌షీట్ ప్రకారం నీట్-యూజీ 2026 ప్రశ్నపత్రం తయారీలోని వివిధ దశల్లో ఎన్‌టీఏ అదే ముగ్గురు సబ్జెక్ట్ నిపుణులను మళ్లీ నియమించుకుంది.నమ్మకద్రోహం, సాక్ష్యాలను ధ్వంసం చేయడం వంటి అంశాలకు సంబంధించి వివిధ సెక్షన్ల కింద నిందితులపై కేసు నమోదు చేసిన సీబీఐ వారి బ్యాంక్ ఖాతాలు, బ్యాంక్ లాకర్లు, డీమ్యాట్ ఖాతాను కూడా స్తంభింపచేసింది. నీట్-యూజీ 2026 పరీక్ష మే 3న జరిగింది. ప్రశ్నపత్రం లీక్ అయిందన్న ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం, ఎన్‌టీఏ ఆ పరీక్షను రద్దు చేశాయి. ఆ తర్వాత జూన్ 21న పరీక్షను మళ్లీ నిర్వహించారు. ఈ మధ్య కాలంలో దేశవ్యాప్తంగా 20 మందికి పైగా విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు.

ఏషియన్ గేమ్స్.. ఒక్క గోల్డ్ గెలవని పాక్

85 పతకాలతో భారత్‌కు నాలుగో స్థానం
ఒక్క స్వర్ణం కూడా గెలవలేకపోయిన పాకిస్థాన్
పతకాల పట్టికలో పొరుగు దేశాల పేలవ ప్రదర్శన
రెండు రజతాలు, ఎనిమిది కాంస్యాలతో పాక్ 29వ స్థానం
అఫ్గానిస్థాన్‌కు ఒక రజతం, రెండు కాంస్యాలు
ఒక స్వర్ణంతో శ్రీలంకకు 28వ స్థానం
రెండు కాంస్యాలతో నేపాల్‌కు 36వ ర్యాంకు
ఒక్క కాంస్యంతో బంగ్లాదేశ్ 37వ స్థానానికి పరిమితం

న్యూఢిల్లీ:



ఏషియన్ గేమ్స్‌లో భారత్ 85 పతకాలతో నాలుగో స్థానంలో నిలిచి సత్తా చాటింది. మరోవైపు పతకాల పట్టికలో భారత్ పొరుగు దేశాలు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాయి. పాకిస్థాన్, అఫ్గానిస్థాన్, నేపాల్, బంగ్లాదేశ్ ఒక్క స్వర్ణ పతకాన్ని కూడా సాధించలేకపోయాయి. దీంతో ఈ దేశాల క్రీడాకారులు రజత, కాంస్య పతకాలతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. మొత్తం 46 దేశాలు పాల్గొన్న ఈ క్రీడా పోటీల్లో శ్రీలంక ఒక స్వర్ణం సహా మూడు పతకాలను గెలుచుకుని 28వ స్థానంలో నిలిచింది. పాకిస్థాన్ రెండు రజతాలు, ఎనిమిది కాంస్యాలతో మొత్తం 10 పతకాలు సాధించినప్పటికీ 29వ స్థానానికే పరిమితమైంది. స్వర్ణ పతకం సాధించలేకపోవడం ఆ దేశ ప్రదర్శనలో ప్రధాన లోటుగా నిలిచింది అఫ్గానిస్థాన్ ఒక రజతం, రెండు కాంస్యాలతో మొత్తం మూడు పతకాలు సాధించి 32వ స్థానాన్ని దక్కించుకుంది. నేపాల్ రెండు కాంస్య పతకాలతో 36వ స్థానంలో నిలవగా, బంగ్లాదేశ్ ఒక కాంస్యంతో 37వ స్థానానికి పరిమితమైంది. పొరుగు దేశాలతో పోలిస్తే భారత్ అత్యధిక పతకాలు సాధించి మెరుగైన ప్రదర్శన కనబరిచింది. భారత క్రీడాకారులు వివిధ విభాగాల్లో పతకాలు సాధిస్తూ దేశానికి గౌరవాన్ని తీసుకొచ్చారు. అయితే పొరుగు దేశాలు ఒక్క స్వర్ణ పతకాన్ని కూడా గెలుచుకోలేకపోవడం వాటి క్రీడా రంగంలో ఉన్న సవాళ్లను మరోసారి వెలుగులోకి తెచ్చింది.

మద్యపానంలో తెలంగాణ టాప్!

తెలంగాణలో 15 ఏళ్ల పైబడిన పురుషుల్లో 43.9 శాతం మందికి అలవాటు
జాతీయ సగటు 18.9 శాతమే
పట్టణాల కంటే గ్రామాల్లోనే అధికంగా మద్యపానం
గ్రామాల్లో 46.6 శాతం మంది మద్యం సేవిస్తున్నట్లు వెల్లడి
పట్టణాల్లో మద్యం వినియోగం 36.3 శాతం
రెండో స్థానంలో రాజస్థాన్.. మూడో స్థానంలో ఛత్తీస్‌గఢ్
ఎన్ఎఫ్‌హెచ్ఎస్-6 సర్వే గణాంకాలపై చర్చ



హైదరాబాద్: మద్యపానంలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచినట్లు ఎన్ఎఫ్‌హెచ్ఎస్-6 సర్వే గణాంకాలు వెల్లడించినట్లు సమాచారం. రాష్ట్రంలో 15 ఏళ్ల పైబడిన పురుషుల్లో 43.9 శాతం మంది మద్యం సేవిస్తున్నట్లు నివేదిక పేర్కొంది. ఇది జాతీయ సగటు 18.9 శాతం కంటే రెట్టింపు స్థాయిలో ఉండటం గమనార్హం. ఈ గణాంకాలు రాష్ట్రంలో మద్యపాన వినియోగంపై మరోసారి చర్చకు దారితీస్తున్నాయి. రాష్ట్రంలో పట్టణ ప్రాంతాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో మద్యం సేవించే వారి శాతం ఎక్కువగా ఉన్నట్లు సర్వే వివరాలు సూచిస్తున్నాయి. గ్రామాల్లో 46.6 శాతం మంది పురుషులు మద్యం సేవిస్తుండగా, పట్టణాల్లో ఈ సంఖ్య 36.3 శాతంగా నమోదైంది. గ్రామీణ ప్రాంతాల్లో మద్యపాన వినియోగం అధికంగా ఉండటం పలు సామాజిక, ఆరోగ్యపరమైన అంశాలపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని తెలియజేస్తోంది. ఇతర రాష్ట్రాల గణాంకాలను పరిశీలిస్తే రాజస్థాన్ 42.2 శాతంతో రెండో స్థానంలో, ఛత్తీస్‌గఢ్ 38.3 శాతంతో మూడో స్థానంలో ఉన్నట్లు నివేదిక పేర్కొన్నట్లు సమాచారం. తెలంగాణలో నమోదైన శాతం ఈ రాష్ట్రాల కంటే ఎక్కువగా ఉంది. మద్యపానం అధికంగా ఉండటం వల్ల వ్యక్తిగత ఆరోగ్యంతోపాటు కుటుంబాల ఆర్థిక పరిస్థితి, సామాజిక జీవనంపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మద్యపాన దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడం, అవసరమైన వారికి కౌన్సెలింగ్, వైద్య సహాయం అందించడం వంటి చర్యలు ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి. అయితే ఈ గణాంకాలను ప్రచురించే ముందు ఎన్ఎఫ్‌హెచ్ఎస్-6 నివేదికలోని అసలు పట్టిక, సర్వే పరిధి, వయోపరిమితి, రాష్ట్రాల వారీ ర్యాంకులను అధికారికంగా నిర్ధారించుకోవడం అవసరం. ముఖ్యంగా తెలంగాణలోని మొత్తం వయోజనుల్లో సగం మంది మద్యం తాగుతున్నారనే వాదనను అందుబాటులో ఉన్న పురుషుల శాతంతో మాత్రమే నిర్ధారించలేం.

దసరా సెలవులు ఖరారు

(మొదటి తరువాయి)

అక్టోబర్ 23న పాఠశాలలు తిరిగి తెరుచుకుంటాయి. ఇక జూనియర్ కళాశాలల (ఇంటర్మీడియట్) విద్యార్థులకు అక్టోబర్ 10 నుంచి 21వ తేదీ వరకు మొత్తం 12 రోజులు సెలవులు ప్రకటించారు. వీరికి అక్టోబర్ 22న తిరిగి తరగతులు ప్రారంభమవుతాయి. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో సమ్మేటివ్ అసెస్మెంట్-1 (ఎస్ఏ-1) పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్షలు అక్టోబర్ 9వ తేదీతో ముగియనున్నాయి. అదే రోజున జరగాల్సిన 9వ తరగతి ఇంగ్లీష్ పరీక్ష సమయాన్ని అధికారులు మార్చారు. ఈ పరీక్ష ఉదయం 9:15 గంటల నుంచి మధ్యాహ్నం 12:15 గంటల వరకు జరుగుతుందని విద్యాశాఖ స్పష్టం చేసింది. పరీక్షలు ముగిసిన మరుసటి రోజు నుంచే విద్యార్థులకు దసరా సెలవులు ప్రారంభం కానున్నాయి. మీరు ఈ మెసేజ్‌ను ఎవరికైనా పంపాలనుకుంటున్నారా? కావలసి వస్తే ఎవరికి పంపాలో పేర్లు లేదా సమాచారం తెలపగలరు.

భవిష్యత్తులో తెలంగాణకు బీసీ సీఎం!

(మొదటి తరువాయి)

తెలిపారు. ఆయన స్ఫూర్తితోనే తెలంగాణలోనూ బీసీలకు న్యాయం జరగాలనే డిమాండ్‌ను ముందుకు తీసుకొస్తున్నామని చెప్పారు. బీసీలకు దక్కాల్సిన వాటాను అన్ని వర్గాలను ఒప్పించి సాధిస్తామని, అవసరమైతే హక్కుల కోసం గట్టిగా పోరాడి వాటాను దక్కించుకుంటామని స్పష్టం చేశారు. బీసీలకు రాజకీయంగా, సామాజికంగా తగిన ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న క్యాబినెట్ విస్తరణలో బీసీలకు తగిన ప్రాధాన్యం ఇస్తామని మహేశ్‌కుమార్‌గౌడ్ వెల్లడించారు. ఎమ్మెల్సీ పదవులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ నియామకాలలోనూ బీసీలకు సముచిత అవకాశం కల్పిస్తామని చెప్పారు. బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందనే సంకేతాలను ఆయన ఈ సందర్భంగా ఇచ్చారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బీసీలు ఎవరికీ వ్యతిరేకం కాదని అన్నారు. బీసీల హక్కులు, వాటా సాధించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఓబీసీ సెల్ కన్వీనర్, ఎమ్మెల్యే వీరపల్లి శంకరయ్య, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, పలువురు ఓబీసీ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కష్టాల్లో భారత్‌కు రష్యా అండగా నిలిచింది

భారత్ భద్రతకు ముప్పు వచ్చినప్పుడు రష్యా మద్దతు
1950ల నుంచి కొనసాగుతున్న భారత్--రష్యా బంధం
పాకిస్థాన్‌కు అమెరికా మద్దతును గుర్తుచేసిన జైశంకర్
1971 యుద్ధంలో భారత్‌కు రష్యా అండగా నిలిచిందని వెల్లడి
రష్యా నుంచి చమురు కొనుగోలును సమర్థించుకున్న భారత్
దేశ ప్రయోజనాలే తమకు ముఖ్యమని స్పష్టీకరణ
ఉక్రెయిన్ యుద్ధానికి దౌత్య మార్గంలో ముగింపు పలకాలి
న్యూఢిల్లీలో మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్‌లో వ్యాఖ్యలు



న్యూఢిల్లీ:

భారత భద్రతకు, సమగ్రతకు ముప్పు వచ్చిన సందర్భాల్లో ఇండియాకు రష్యా అండగా నిలిచిందని కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. ముఖ్యంగా 1950 తర్వాత జరిగిన పరిణామాల్లో ప్రపంచం పాకిస్తాన్‌కు అండగా ఉంటే.. రష్యా ఇండియాకు మద్దతుగా నిలిచిందన్నారు. న్యూఢిల్లీలో ఆదివారం జరిగిన మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్‌లో జైశంకర్ మాట్లాడారు. ఇటీవలి కాలంలో రష్యా-భారత్ బంధం మరింత బలపడింది. ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు భారత్ మద్దతుగా ఉంది.దీంతో అమెరికా, యూరప్ వంటి పశ్చిమ దేశాలు భారత వైఖరిని తప్పుబడుతున్నాయి. రష్యాకు ఇండియా అండగా నిలవడంపై విమర్శలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో రష్యా-ఇండియా మధ్య ఉన్న బంధం గురించి జైశంకర్ వివరించారు. రష్యా గతంలో అనేకసార్లు ఇండియాకు అండగా నిలిచిందన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా అప్పటి సోవియట్ యూనియన్ 1950 నుంచి ఇండియావైపు నిలిచిందన్నారు. పాకిస్తాన్ ఆర్మీ చర్యలకు వ్యతిరేకంగా ఇండియాకు రష్యా అండగా ఉందని తెలిపారు. 1971 పాకిస్తాన్ యుద్ధం సమయంలో పాకిస్తాన్‌కు మద్దతుగా అమెరికా యుద్ధ నౌకను పంపిందనే విషయాన్ని గుర్తు చేశారు. ఆ సమయంలో రష్యా ఇండియాకు సపోర్ట్ చేసిందని చెప్పారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడంపై ఇండియా వైఖరిని కూడా జైశంకర్ సమర్థించుకున్నారు. ఇండియా తన అవసరాలకు అనుగుణంగా, దేశ ప్రయోజనాల కోసం రష్యా నుంచి చమురు కొంటుందని చెప్పారు. గతంలో రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడాన్ని అమెరికా సమర్థించిన విషయాన్ని జైశంకర్ గుర్తు చేశారు. మరోవైపు రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై కూడా జైశంకర్ స్పందించారు. చర్చలు, ద్వైపాక్షిక మార్గం, దౌత్య మార్గం ద్వారా శాంతియుతంగా ఈ యుద్ధానికి ముగింపు పలకాలని సూచించారు.

ఐఎండీ వెదర్ అలర్ట్.. ఈ రాష్ట్రాల్లో వర్షాలు

-అక్టోబర్ 10 వరకు పలు రాష్ట్రాల్లో వర్షాలు
-ఉరుములు, మెరుపులతో కూడిన వానలు
-గంటకు 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం
-జమ్మూకశ్మీర్, లడఖ్, హిమాచల్‌ప్రదేశ్‌లో వర్షాలు
-ఢిల్లీ, పంజాబ్, హరియాణా, యూపీలోనూ వానలు
-ఈశాన్య రాష్ట్రాల్లో అక్టోబర్ 5 నుంచి 10 వరకు వర్షాలు
-తెలంగాణ సహా దక్షిణాది రాష్ట్రాల్లో అక్టోబర్ 4--6 మధ్య వానలు
-దక్షిణాది ప్రాంతాల్లో గంటకు 40--50 కిలోమీటర్ల వేగంతో గాలులు
-గోవా, మధ్య మహారాష్ట్రలో పొడి వాతావరణం
-వాతావరణ పరిస్థితులపై ఐఎండీ తాజా హెచ్చరిక



న్యూఢిల్లీ:

దేశంలో వానల గురించి ఐఎండీ కీలక ప్రకటన చేసింది. అక్టోబర్ 4 నుంచి 10 వరకు వివిధ రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడటంతోపాటు కొన్ని రాష్ట్రాల్లో వేగంగా గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఐఎండీ ప్రకారం.. జమ్మూ కాశ్మీర్, లదాఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌తోపాటు పలు ప్రాంతాల్లో ఈ వారం వర్షాలు కురుస్తాయి.60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయి. అయితే, గోవా, కొంకణ్ ప్రాంతాల్లో మాత్రం వేడి వాతావరణం, తేమ ఎక్కువగా ఉంటుంది. హరియాణా, యూపీ, చండీగఢ్, ఢిల్లీ, పంజాబ్‌లోని కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయి. బిహార్, ఝార్ఖండ్, ఒడిశాతోపాటు అండమాన్, నికోబార్ దీవుల్లో కూడా ఈ వారం వర్షాలు పడుతాయి. అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలోని కొన్ని ప్రాంతాల్లో అక్టోబర్ 5 నుంచి 10 మధ్య వర్షం కురిసే అవకాశం ఉంది. దక్షిణాదికి సంబంధించి ఏపీలోని రాయలసీమ, కేరళ, కర్ణాటక, తమిళనాడుతోపాటు తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో అక్టోబర్ 4-6 వరకు వర్షాలు పడే ఛాన్స్ ఉంది. 40-50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయి. గోవాతోపాటు మధ్య మహారాష్ట్రప్రాంతాల్లో పొడి వాతావరణం ఎక్కువగా ఉండొచ్చు.

కరువు నివారణలో ప్రభుత్వం వైఫల్యం

(మొదటి తరువాయి)

కోసం తెలంగాణ కృష్ణా జలాలను గిఫ్ట్ ప్యాక్ చేసి కుప్పానికి పంపిస్తున్నారని ఆరోపించారు. బంజారాహిల్స్‌లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. ప్రభుత్వ చేతగానితనం కారణంగా రాష్ట్రంలో కోటి 20 లక్షల ఎకరాల్లో పైర్లు ప్రమాదంలో పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో భూగర్భజలాలు 20 మీటర్ల లోతుకు పడిపోయాయని కవిత అన్నారు. ఆగస్టులోనే ప్రభుత్వం పరిస్థితిని గుర్తించి చర్యలు చేపట్టి ఉంటే ప్రస్తుతం పరిస్థితి ఇంత దారుణంగా ఉండేది కాదన్నారు. రైతులు, ప్రజలను ఆదుకోవాల్సిన ముఖ్యమంత్రి నాగార్జునసాగర్ లో వరుణ యాగం చేసి చేతులు దులుపుకున్నారని కవిత విమర్శించారు. ఇప్పుడు పంటలు చేతికి రావాలంటే నవంబర్ వరకు రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించాలని కవిత డిమాండ్ చేశారు. కరువు దూరంలో ఉన్న కుప్పానికి నీళ్లు వెళ్తున్నాయని కవిత నిందించారు. సింగరేణికి బకాయిలను ప్రభుత్వం చెల్లించి ఉంటే ప్రస్తుతం విద్యుత్ ఉత్పత్తికి ఇబ్బందులు వచ్చేవి కావన్నారు.

నేరెళ్ల బాధితులకు బిఆర్ఎస్, కాంగ్రెస్ డ్రామాలు

నేరెళ్ల బాధితులను కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు మోసం చేస్తున్నాయని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. నేరెళ్ల ఘటనకు సంబంధించిన కీలక ఆధారాలు, నివేదికలు ఏమయ్యాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు వారికి న్యాయం చేయకుండా మోసం చేస్తున్నారని ఆదివారం ఆరోపించారు.

మహిళలను కించపరిచే వారికి ఓటేయొద్దు



ధారాపురం: మహిళలను కించపరిచే విధంగా మాట్లాడే వారికి మద్దతు ఇవ్వడం సరికాదని తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ అన్నారు. డీఎంకే, దాని మిత్రపక్షాలకు ఓటు వేయడమంటే మహిళలను అవమానించే వారికి మద్దతు ఇచ్చినట్లేనని విమర్శించారు. త్వరలో ఉప ఎన్నికలు జరగనున్న ధారాపురం నియోజకవర్గంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా తన పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థి సత్యభామకు మద్దతుగా ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. టీవీకే అభ్యర్థి సత్యభామపై డీఎంకే అధ్యక్షుడు, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ చేసినట్లు పేర్కొన్న అనుచిత వ్యాఖ్యలను విజయ్ ప్రస్తావించారు. ఒక మహిళను కించపరిచేలా స్టాలిన్ మాట్లాడారని ఆరోపించారు. మహిళల పట్ల గౌరవం లేకుండా వ్యవహరించే నాయకులకు ప్రజలు తగిన సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. డీఎంకే, దాని మిత్రపక్షాలకు ఓటు వేయడంపై తాను గతంలో చేసిన వ్యాఖ్యలు రాజకీయ ప్రయోజనాల కోసం చేసినవి కావని స్పష్టం చేశారు. ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలను ప్రజలు గుర్తు చేసుకోవాలని కోరారు. తమ పార్టీకి చెందిన సోదరి సత్యభామ గురించి స్టాలిన్ నీచమైన వ్యాఖ్యలు చేశారని విజయ్ విమర్శించారు. స్టాలిన్ మాత్రమే కాకుండా, ఆయన పార్టీకి చెందిన పలువురు నేతలు కూడా బహిరంగ వేదికలపై మహిళల గురించి అభ్యంతరకరంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. రాజకీయాల్లో విమర్శలు సహజమే అయినప్పటికీ, మహిళల గౌరవానికి భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేయడం ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. తనపై ఎవరైనా ఎలాంటి వ్యాఖ్యలు చేసినా భరించగలనని విజయ్ అన్నారు. అయితే మహిళల గురించి తప్పుగా మాట్లాడితే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు. మహిళల గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, ఈ అంశంపై ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ధారాపురం ఉప ఎన్నికల ప్రచారంలో విజయ్ చేసిన ఈ వ్యాఖ్యలు తమిళనాడు రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

ఇన్‌ఫెక్షన్లతో ఏటా 1.9 లక్షల క్యాన్సర్ కేసులు!

న్యూఢిల్లీ: భారత్‌లో ప్రతి ఏడాది నమోదవుతున్న కొత్త క్యాన్సర్ కేసుల్లో సుమారు 1.9 లక్షల కేసులకు వివిధ రకాల ఇన్‌ఫెక్షన్లు కారణమవుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో)కు చెందిన ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రిసెర్చ్ ఆన్ క్యాన్సర్ (ఐఏఆర్‌సీ) అధ్యయనం వెల్లడించింది. దేశంలో 2024లో సుమారు 15.62 లక్షల కొత్త క్యాన్సర్ కేసులు నమోదైనట్లు అంచనా వేసింది. వీటిలో 12 శాతానికి పైగా కేసులు ఇన్‌ఫెక్షన్లతో సంబంధం కలిగి ఉన్నాయని పేర్కొంది. క్యాన్సర్ ముప్పును పెంచే ఇన్‌ఫెక్షన్లపై అవగాహన, నివారణ చర్యల ప్రాధాన్యాన్ని ఈ అధ్యయనం స్పష్టం చేస్తోంది

యాసంగిపైనా ఎల్‌నినో ప్రభావం

(మొదటి తరువాయి)

రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో 1-2 రోజులపాటు భారీ వర్షాలు కురిసిన పరిస్థితులు లేవు. అకడకడ మోస్తరు వర్షాలే కురిశాయి. పొరుగు రాష్ట్రాల్లో కురిసిన వర్షాల కారణంగా ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం, వరంగల్, కరీంనగర్ తదితర జిల్లాలకు వరదనీరు రావటం కొంతమేర ఉపశమనాన్ని కలిగించింది. అయితే ఇప్పుడు వచ్చే యాసంగి సాగుపై రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొన్నది.

సాధారణకంటే 17% లోటు వర్షపాతం

ఎల్ నినో ప్రభావంతో ఈ వానాకాలం సాధారణ కంటే 17శాతం లోటు వర్షపాతం నమోదైంది. నిర్మల్, యాదాద్రి భువనగిరి, జనగామ, సూర్యాపేట, ఖమ్మం, హైదరాబాద్, వికారాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్‌కర్నూల్, ఆదిలాబాద్, వరంగల్, మేడ్చల్ మలాజిగిరి, నల్లగొండ, హనుమకొండ, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఈసారి తకువ వర్షపాతం నమోదైంది. వీటిలో 8జిల్లాల్లో 30శాతం నుంచి 41శాతం వరకు లోటు వర్షపాతం ఏర్పడింది. జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో కలిపి 740.6 మి.మీ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా... 615.5 మి.మీ నమోదైంది.

పడిపోయిన భూగర్భ నీటి మట్టాలు

ఎల్ నినో ప్రభావంతో భూగర్భ జలాల నీటిమట్టాలు వేగంగా పడిపోయి కూరగాయల సాగుకు నీటి ఎద్దడి ఏర్పడింది. పగటి ఉష్ణోగ్రతలు కూడా విపరీతంగా పెరగడం వల్ల సాగు చేసిన పంటల్లో పూత, పిందె రాలిపోతున్నాయి. దీనివల్ల టమాటా, మిరప, బెండ, వంకాయ వంటి నిత్యావసర కూరగాయల దిగుబడి గణనీయంగా తగ్గిపోయింది. ఈనెల మొదటి వారం నుంచే మార్కెట్‌లో టమాటా కొరత ఏర్పడగా, పొరుగు రాష్ట్రాల్లో కూడా అదే పరిస్థితి నెలకొన్నది.

దీంతో ఏ కూరగాయల ధరలు చూసిన సగటున కిలో రూ.50 నుంచి రూ.80 మధ్య ధర పలుకుతున్నది. ఉల్లి, ఎల్లిగడ్డ, అల్లం వంటి వాటి ధరలు మరింత పెరిగాయి. మామిడి, బత్తాయి, నిమ్మ, అరటి వంటి బహువార్షిక తోట పంటలకు ఈ కరువు పరిస్థితులు ప్రభావం చూపుతున్నాయి. తగినంత తేమ లేకపోవడంతో కాయ సైజు చిన్నగా మారుతున్నాయి. దీంతో రైతులకు సాగుకు పెట్టిన పెట్టుబడులు వచ్చే పరిస్థితులు కనిపించడం లేదు.

బిందు సేద్యమే మేలు

ఎల్ నినో ప్రభావంతో తకువ నీటి లభ్యత ఉన్నప్పుడు డ్రిప్ పద్ధతి ద్వారా నేరుగా వేరు వ్యవస్థకు నీరు అందించి 40-50% నీటిని ఆదా చేయవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు సూచిస్తున్నారు. నేలపై ప్లాస్టిక్ మల్చింగ్ షీట్లు పరచడం ద్వారా భూమిలోని తేమ ఆవిరి కాకుండా కాపాడవచ్చని పేర్కొంటున్నారు. ఇది కలుపు మొకలను నివారిస్తుందని చెప్తున్నారు. తీగజాతి కూరగాయలకు పందిరి విధానం శ్రేయసరమని, తీవ్రమైన ఎండల నుంచి రక్షణకు తోటలపై గ్రీన్‌షేడ్ నెట్స్ వాడటంతో ఉష్ణోగ్రతల నుంచి కాపాడవచ్చని సూచిస్తున్నారు.

సంపాదకీయం

బాబుగారి మరో జేబు మీడియా!



పెట్టుబడి కట్టుకథకు పుట్టిన విషపుత్రిక ఆంధ్రుల దినపత్రిక' అన్నాడు అప్పుడెప్పుడో శ్రీశ్రీ. భారీ పెట్టుబడులతో నడిచే పత్రికలు వాటిని అమ్ముకుని లాభాలు ఆర్జించడానికి కట్టుకథలు రాస్తుంటాయనే ఉద్దేశంతో తన కోపాన్ని కవిత్వం రూపంలో ప్రదర్శించి ఉంటాడు ఆయన. అప్పట్లో ఆ మహాకవి ఏదో కోపంలో అలా అన్నా, ఇప్పుడు ఆయన మాటలు అక్షరసత్యాలని నేటి పత్రికల పోకడలను చూస్తే ఎవరికైనా అర్థమవుతుంది. వాస్తవానికి, దేశానికి స్వతంత్రం లభించిన ఈ 80 ఏళ్ళకాలంలో శ్రీశ్రీ చెప్పిన దానికంటే చాలా దూరం వెళ్ళింది పత్రికారంగం. సాంకేతిక రంగంలో వచ్చిన మార్పులు పత్రికారంగాన్ని అసాధారణంగా మార్చి వేసాయి. ప్రస్తుతం మనం మీడియా అని పిలుచుకుంటున్నదానికి, అప్పటి పత్రికారంగానికి ఏ విధంగానూ పోలిక లేదు.

ఎల్లుండి ఆరో తేదీన పుదుచ్చేరి విశ్వవిద్యాలయానికి చెందిన ఎలక్ట్రానిక్ మీడియా, మాస్ కమ్యూనికేషన్ విభాగం ప్రముఖ జర్నలిజం అధ్యాపకుడు వినోద్ పావరాలను 'ఫ్రం మీడియా ఎఫెక్ట్ టు మీడియా ప్రాక్టీసెస్' (మీడియా ప్రభావం నుండి మీడియా అనుసరిస్తున్న పద్ధతుల దాక) మీడియా రంగాన్ని ఎలా విశ్లేషించాలనే అంశం మీద అతిథి ఉపన్యాసం చెయ్యాల్సిందిగా ఆహ్వానించాయి. స్వాతంత్ర్యానికి పూర్వం ఒక లక్ష్యంగా ప్రారంభమైన పత్రికారంగం అనివార్యంగానే ఒక వ్యాపారంగా మారిపోయి, వార్తా పత్రికలలో ప్రచురితమైతే అదే సత్యం, అదో శిలాక్షరమని ప్రజలు నమ్మిన స్థితి నుండి, 'మా గురించిన వార్తలు మీరు రాయవద్దు, ప్రసారం చేయ్యవద్దు వెళ్లిపొండ'ని ఈ దేశ యువత చేత ఛీత్కరింపజేసుకునే స్థితికి చేరుకున్న పరిణామక్రమాన్ని గురించి ప్రొఫెసర్ వినోద్ ఏం మాట్లాడుతారో వినాలని ఆసక్తిగా ఉన్నది. ఒకప్పుడు ప్రింట్ మీడియా మాత్రమే ఉన్న రోజుల్లో, ఆ పత్రికలు రాసే వార్తల ప్రభావం సమాజం మీద ఎలా ఉంటుందనే చర్చ ఉండేది. ఇప్పుడు పత్రికలు మాత్రమే కాదు... అది విస్తరించి, ఎలక్ట్రానిక్ మీడియాలో 24 గంటల న్యూస్ చానళ్లు వచ్చిన తర్వాత, ఇంకా కొంతముందుకు పోయి న్యూ మీడియా పేరిట డిజిటల్ న్యూస్ ప్లాట్‌ఫార్మ్, సోషల్ మీడియా వచ్చిన తర్వాత, అసలు మీడియా రాస్తున్నదైనా, చూపిస్తున్నదైనా, మాట్లాడుతున్నదైనా సమాజం మీద ఎటువంటి ప్రభావమైనా చూపిస్తుందా? అసలు ప్రజలు మీడియాను నమ్ముతున్నారా? అన్న సందేహాలు చాలామందిలో కలుగుతున్నాయి. ప్రస్తుతం దేశంలో కాక్రోచ్ జనతా పార్టీ వివిధ ప్రజా సమస్యలపై సాగిస్తున్న ఆందోళనలలో పాల్గొంటున్న జెన్ జీ తరం మీడియాను 'గోదీ మీడియా' అంటూ తమ దగ్గరకు కూడా రాకుండా తరిమేస్తోంది. విద్యారంగంలో భ్రష్టుపట్టిపోయిన విలువల మీద, దేశ పౌరులందరికీ రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కు విషయంలో కేంద్ర ఎన్నికల కమిషన్‌లో జరుగుతున్న తతంగం మీద కూడా విరుచుకుపడుతున్న కాక్రోచ్ జనతా పార్టీ మీడియాను ఎందుకు విశ్వసించడం లేదు? వీరు ఎక్కడ ఆందోళన చేసినా, ఆ ఆందోళనకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి వార్తలు రాయడానికి, ప్రసారం చేయడానికి వెళ్లిన విలేకరుల మీద, ఇతర సిబ్బంది మీద విరుచుకుపడుతున్నారు. వారిని ఆ వార్తలు సేకరించడానికి వీల్లేదంటూ తిప్పి పంపేస్తున్నారు. పత్రికలు రాసే వార్త శిలాక్షరం అన్నమాట నుంచి, 'మా వార్తలు మీరు అసలు రాయద్దు, చూపించొద్దు, ప్రసారం చేయొద్దు, అవసరం లేదు' అని వెళ్లగొట్టే స్థితికి పత్రికారంగం లేదా మీడియా ఎందుకు దిగజారింది? మీడియాకు కలిగిన ఈ దుస్థితి గురించి మీడియా రంగంలోని పెద్దలు, మీడియా రంగం అజమాయిషీ చేస్తున్నవారు ఎవరైనా ఆలోచిస్తున్నారా? ఇలాంటి విషయాల గురించి... అంటే గత ఎనభై ఏళ్ల కాలంలో, మనకు స్వాతంత్ర్యం వచ్చిన దగ్గరనుంచి ఇప్పటివరకు పత్రికారంగం పరిస్థితుల గురించి విశ్లేషించి, ఆ పరిస్థితులు మార్చడం కోసం ఏదైనా ప్రయత్నం చేయాలని ఎవరైనా ప్రయత్నిస్తున్నారా? ఇది ఒక ఎడతెగని సమస్య.పత్రికా నిర్వహణ భారంగా మారినప్పటినుంచి ఆదాయ వనరుల సమీకరణకోసం పత్రికా యాజమాన్యాలు వివిధ పద్ధతులను అనుసరిస్తూ వచ్చిన విషయం తెలిసిందే. అందులో ప్రధానమైనది వ్యాపార ప్రకటనలు స్వీకరించడం. అయితే తొలినాళ్లలో ఈ వ్యాపార ప్రకటనలు ఎంత శాతం ఉండాలి, వార్తలు ఎంత శాతం ఉండాలి అనే విషయంలో స్వయంగా నిర్ణయించుకున్న పత్రికలు ఉండేవి. తరువాత కాలంలో వార్తల మధ్య వ్యాపార ప్రకటనలు ఉండాల్సింది పోయి, వ్యాపార ప్రకటనల మధ్య వార్తలు వెతుక్కునే పరిస్థితి ఏర్పడింది. ఇదే ఒక దశ అయితే, దీని తర్వాత వచ్చింది పత్రికలకు, ఇతర మీడియా సాధనాలకు రాజకీయ పార్టీల ప్రాపకం. ప్రభుత్వాలు, రాజకీయ పక్షాలు పత్రికలకు పెద్దయెత్తున ప్రకటనలు జారీ చేయడం, ఆ వ్యాపార ప్రకటనలకు పెద్ద మొత్తాల్లో డబ్బులు చెల్లించడం. ఇది రూపాలు మార్చుకుంటూ, రాజకీయ పార్టీలు భాగస్వాములుగా పత్రికల్లో చేరడం కూడా మొదలైంది. తర్వాత కాలంలో ఈ పత్రికల నుంచి ఎలక్ట్రానిక్ మీడియా రంగం 24 గంటల న్యూస్ చానళ్లు వచ్చాయి. ఇవాళ జాతీయ స్థాయిలో మనం చూసినట్టయితే, రెండు సంపన్న వ్యాపార కుటుంబాల చేతుల్లో మెజారిటీ జాతీయ మీడియా బందీ అయిపోయిన విషయం బహిరంగ రహస్యం. దీనిని ఎవరూ నియంత్రించే పరిస్థితి గానీ, ఇలా కొన్ని వ్యాపార సంస్థల చేతుల్లో మీడియా ఉంటే మీడియా స్వేచ్ఛ అనేది మృగ్యమవుతుంది అన్న వాదనకు మద్దతు లభించే పరిస్థితి గానీ లేదు. డబ్బున్నవాడే మీడియాను నడపగలడనే పరిస్థితి తీసుకురావడం దురదృష్టకరం ఇలా సాగుతున్న సమయంలో టెక్నాలజీ పుణ్యమా అని సోషల్ మీడియా ఆవిర్భావం ఒక మంచి వాతావరణాన్ని ఏర్పరిచింది. అంటే ప్రజలు తెలుసుకోవాలనుకున్న వార్తలు తెలియడానికి, ఎటువంటి అంక్షలు లేకుండా సమాచారాన్ని ప్రజలకు చేరవేయడానికి అవకాశం కలిగింది. అయితే ఎటువంటి గేట్‌కీపింగ్ లేని కారణంగా ఈ సామాజిక మాధ్యమాల్లో కూడా అసత్యాలు ప్రచారం అయ్యే అవకాశాలు ఎక్కువ అయిపోయాయి. గతంలో పత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించిన 24 గంటల న్యూస్ చానళ్లలో వ్యాపార ప్రకటనలు ఇచ్చి సొమ్ములు చెల్లిస్తూ వచ్చిన ప్రభుత్వాలు గానీ, బడా వ్యాపార సంస్థలు గానీ, రాజకీయ పార్టీలు గానీ వార్తల జోలికి వెళ్లేవి కాదు. క్రమంగా తాము పెద్ద మొత్తంలో వ్యాపార ప్రకటనల పేరిట డబ్బులు చెల్లిస్తున్నాం కాబట్టి, తమకు అనుకూలమైన వార్తలు మీడియాలో రావాలని కోరుకోవడం, సాధించుకోవడం కూడా చూశాం. ఇప్పుడు ఇక్కడ ఒక కొత్త ధోరణి గురించి మాట్లాడుకోవాలి. ఏభై ఏళ్ల రాజకీయ అనుభవం కలిగిన ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా మీడియాను తన అనుకూల ప్రచారం కోసం వాడుకునేందుకు రాజకీయ ప్రపంచానికి కొత్తకొత్త అలవాట్లు చేసిన విషయం ప్రపంచానికి తెలుసు. ఇప్పుడు ఆయన ప్రయాణం చేస్తున్న ఎన్‌డిఏ భాగస్వామ్య పక్షాలకు కూడా ఈ కొత్త పద్ధతి కూడా నేర్పుతారేమో. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో రెండవసారి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడు ఇప్పుడు ఒక సరికొత్త పద్ధతిని ప్రవేశపెట్టడానికి అధికారికంగా ఉత్తర్వులు జారీ చేయించారు. గతంలో వ్యాపార ప్రకటనలకు మాత్రమే ప్రభుత్వాలు డబ్బులు చెల్లించేవి. తమకు అనుకూలమైన వార్తలు రావడానికి పత్రికా యాజమాన్యాలను, సంపాదకులను ప్రభావితం చేయడానికి ప్రభుత్వాలు, రాజకీయ పక్షాలు ప్రయత్నాలు చేసేవి. అలా వారికి అనుకూల వార్తలు ప్రధానంగా రావడం అనేది కూడా ప్రారంభమైంది. ఇక్కడే మీడియా విశ్వసనీయత గందరగోళంలో పడింది.

మెదక్ అభివృద్ధిలో మైనంపల్లి రోహిత్ రావు మార్క్..

-మారుతున్న మెదక్ ముఖచిత్రం.
-ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు నాయకత్వంలో నవశకానికి శ్రీకారం.
-చారిత్రక మెదక్‌కు ఆధునిక హంగులు.. పట్టణ అభివృద్ధిపై రోహిత్ రావు ప్రత్యేక దృష్టి.
-పర్యాటకం నుంచి వాణిజ్యం వరకు.. ప్రతి రంగంలోనూ అభివృద్ధికి ప్రాధాన్యం.
-మెదక్ కోట నుంచి ప్రధాన కూడళ్ల వరకు.. సుందరీకరణలో మైనంపల్లి రోహిత్ రావు ముద్ర.
-ప్రముఖ బ్రాండ్లు, షాపింగ్ మాల్స్‌తో వాణిజ్య విస్తరణ.. మెదక్‌కు కొత్త గుర్తింపు.
-అభివృద్ధి, ఆధునికీకరణే లక్ష్యంగా.. మోడల్ మెదక్ దిశగా ఎమ్మెల్యే రోహిత్ రావు అడుగులు.



మెదక్ జిల్లా. 04అక్టోబర్ (మహాప్రభ).

చారిత్రక వైభవానికి నిలయమైన మెదక్ పట్టణం అభివృద్ధి దిశగా కొత్త అడుగులు వేస్తోంది. దశాబ్దాలుగా అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న మెదక్ ప్రజలకు పట్టణంలో చోటుచేసుకుంటున్న మార్పులు కొత్త ఆశలు కలిగిస్తున్నాయి. మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు నాయకత్వంలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత పెరుగుతుండటంతో పట్టణం కొత్త రూపాన్ని సంతరించుకునే దిశగా పయనిస్తోంది. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, చారిత్రక ప్రాంతాల పరిరక్షణ, పర్యాటక ప్రోత్సాహం, సుందరీకరణ వంటి అంశాలపై ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు. మెదక్‌ను ఆధునిక సౌకర్యాలతో కూడిన ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆయన చేపడుతున్న అభివృద్ధి ప్రయత్నాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

మెదక్ అభివృద్ధిలో మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక ముద్ర!

మెదక్ అభివృద్ధికి సరికొత్త దిశానిర్దేశం చేసే ప్రయత్నాల్లో ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు కీలక పాత్ర పోషిస్తున్నారు. పట్టణంలోని ప్రధాన ప్రాంతాల అభివృద్ధితో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఆయన ప్రాధాన్యత ఇస్తున్నారు. కేవలం ప్రస్తుత అవసరాలకే పరిమితం కాకుండా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని పట్టణాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రోహిత్ రావు ముందుకు సాగుతున్నారు. రహదారులు, ప్రధాన కూడళ్ల సుందరీకరణ, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి వంటి కార్యక్రమాలు మెదక్ రూపురేఖలను మార్చే దిశగా కొనసాగుతున్నాయి.

చారిత్రక మెదక్‌కు ఆధునిక హంగులు.. రోహిత్ రావు అభివృద్ధి ప్రణాళికలు!

మెదక్ చారిత్రక వైభవాన్ని కాపాడుతూనే పట్టణానికి ఆధునిక సౌకర్యాలు కల్పించడంపై ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. చారిత్రక మెదక్ కోట అభివృద్ధి, పట్టణంలోని ప్రధాన ప్రాంతాల సుందరీకరణ, రహదారుల ఆధునికీకరణ వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. మెదక్ చర్చి, ఏడుపాయల వంటి ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేయడం ద్వారా మెదక్ జిల్లాకు పర్యాటక రంగంలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రాధాన్యత ఇస్తున్న ఈ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిస్థాయిలో అమలైతే పర్యాటకుల సంఖ్య పెరగడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, వ్యాపారులకు కొత్త అవకాశాలు లభించే అవకాశం ఉంది.

ప్రధాన కూడళ్ల సుందరీకరణలో మైనంపల్లి రోహిత్ రావు మార్క్!

మెదక్ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రధాన కూడళ్ల అభివృద్ధికి ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు.

ఆధునిక డిజైన్లు, ఆకర్షణీయమైన నిర్మాణాలు, విగ్రహాలు, ప్రత్యేక ఆకృతులతో ప్రధాన కూడళ్లను అభివృద్ధి చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

పట్టణానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంతో పాటు సందర్శకులను ఆకర్షించే విధంగా సుందరీకరణ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం ఈ అభివృద్ధి ప్రయత్నాల్లో ప్రధాన అంశంగా కనిపిస్తోంది. మెదక్‌తో పాటు రామాయంపేటలోనూ ప్రధాన కూడళ్ల అభివృద్ధి, సుందరీకరణ కార్యక్రమాలకు ప్రాధాన్యత లభిస్తోంది.మైనంపల్లి రోహిత్ రావు నాయకత్వంలో చేపడుతున్న ఈ కార్యక్రమాలు పూర్తయితే పట్టణాల రూపురేఖల్లో గణనీయమైన మార్పులు కనిపించే అవకాశం ఉంది.

వాణిజ్య రంగంలో మెదక్ దూకుడు.. అభివృద్ధికి రోహిత్ రావు ప్రాధాన్యం!

మెదక్ పట్టణంలో ఇటీవల ప్రముఖ షాపింగ్ మాల్స్, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన బ్రాండ్లు, వాణిజ్య సంస్థలు తమ కార్యకలాపాలను విస్తరిస్తుండటం పట్టణ ఆర్థికాభివృద్ధికి సానుకూల పరిణామంగా కనిపిస్తోంది. మెదక్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు లక్ష్యాలకు అనుగుణంగా పట్టణంలో వాణిజ్య కార్యకలాపాలు విస్తరిస్తుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో ప్రముఖ బ్రాండ్ల ఉత్పత్తుల కొనుగోలు కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితులు ఉండేవి. ప్రస్తుతం కొన్ని ప్రముఖ సంస్థలు మెదక్‌లో తమ కార్యకలాపాలను ప్రారంభించడంతో స్థానిక ప్రజలకు కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయి. వాణిజ్య రంగంలో చోటుచేసుకుంటున్న ఈ మార్పులకు మౌలిక వసతుల అభివృద్ధి కూడా తోడైతే భవిష్యత్తులో మెదక్ మరింత కీలకమైన వ్యాపార కేంద్రంగా ఎదిగే అవకాశం ఉంది. సినీ ప్రముఖుల రాకతో మెదక్‌కు ప్రచారం.. రోహిత్ రావు అభివృద్ధి ప్రయత్నాలకు ప్రత్యేక గుర్తింపు.

మెదక్‌లో కొత్తగా ఏర్పడుతున్న వాణిజ్య వాతావరణం, చారిత్రక ప్రాంతాల ప్రాధాన్యత కారణంగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖుల రాక పట్టణంపై మరింత ఆసక్తిని పెంచుతోంది.

ప్రముఖ షాపింగ్ మాల్స్, బ్రాండ్ల ప్రారంభోత్సవాలతో పాటు చారిత్రక ప్రాంతాల సందర్శన కోసం సినీ రంగానికి చెందిన ప్రముఖులు మెదక్‌కు వస్తుండటం పట్టణానికి ప్రచారం కల్పిస్తోంది.

తెలుగు సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖ నటుడు మంచు విష్ణు వంటి వారి రాకతో మెదక్ చారిత్రక, పర్యాటక ప్రాధాన్యత మరింత విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లే అవకాశం ఏర్పడుతోంది.

ఈ నేపథ్యంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఇస్తున్న ప్రాధాన్యత భవిష్యత్తులో మెదక్‌కు మరింత ఉపయోగపడే అవకాశముంది.

మోడల్ పట్టణమే లక్ష్యం.. మైనంపల్లి రోహిత్ రావు నాయకత్వంలో మెదక్‌కు కొత్త దిశ. చారిత్రక వైభవాన్ని పరిరక్షించడం, ఆధునిక మౌలిక వసతులను అభివృద్ధి చేయడం, పట్టణాన్ని సుందరీకరించడం, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడం వంటి అంశాలను సమన్వయం చేస్తూ మెదక్‌ను మోడల్ పట్టణంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ముందుకు సాగుతున్నారు. మెదక్ అభివృద్ధి విషయంలో రోహిత్ రావు చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ, వివిధ రంగాలకు ఇస్తున్న ప్రాధాన్యత పట్టణ భవిష్యత్తుకు కీలకంగా మారనున్నాయి. అభివృద్ధి కార్యక్రమాలు నిర్ణీత సమయంలో పూర్తికావడం, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి రావడం, కొత్త పెట్టుబడులు ఆకర్షించడం వంటి అంశాలు ఈ ప్రయత్నాల విజయాన్ని నిర్ణయించనున్నాయి. చారిత్రక వైభవాన్ని కాపాడుకుంటూ ఆధునికతను ఆహ్వానిస్తున్న మెదక్.. ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు నాయకత్వంలో మోడల్ పట్టణంగా ఎదగాలనే ఆకాంక్షతో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది.

మానవ సేవే మాధవ సేవగా రెడ్ క్రాస్ ద్వారా మరింత విస్తృత సేవలకు సంకల్పం.

-19 మంది పోటీ.. 15 మంది విజయం..
గెలుపొందిన సభ్యులకు ఘన సన్మానం.



మెదక్ జిల్లా -04అక్టోబర్(మహాప్రభ).

"మానవ సేవే మాధవ సేవ.. ఆపదలో ఉన్న మనిషికి అండగా నిలవడమే నిజమైన ఆధ్యాత్మికత" అనే సేవా భావనతో ముందుకు సాగుతున్న సీనియర్ జర్నలిస్ట్, లయన్ డాక్టర్ సి.ఆర్. జానకిరామ్ గౌడ్ మెదక్ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా అత్యధిక భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఆదివారం ప్రశాంత వాతావరణంలో జరిగిన ఎన్నికల్లో ఆయనకు 272 ఓట్లు లభించగా, పోటీ చేసిన అభ్యర్థుల్లో ప్రథమ స్థానంలో నిలిచి తిరుగులేని విజయాన్ని నమోదు చేశారు.

ఎన్నికల అధికారి, మెదక్ ఆర్డీవో డాక్టర్ కె. రమాదేవి సమక్షంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. మొత్తం 688 మంది ఓటర్లకు గాను 295 ఓట్లు పోలవగా, అందులో 22 ఓట్లు చెల్లనివిగా తేలాయి. చెల్లుబాటు అయిన 273 ఓట్లలో 272 ఓట్లు లయన్ డాక్టర్ జానకిరామ్ గౌడ్‌కు రావడం ఆయనపై రెడ్ క్రాస్ సభ్యులు ఉంచిన అపారమైన నమ్మకానికి నిదర్శనంగా నిలిచింది. మొత్తం 19 మంది అభ్యర్థులు పోటీ చేయగా 15 మంది ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా విజయం సాధించారు. అనంతరం ఎన్నికల అధికారి సమక్షంలో జిల్లా కమిటీకి సంబంధించిన చైర్మన్, వైస్ చైర్మన్, ట్రెజరర్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తదితర పదవులకు ఎన్నికల ప్రక్రియ పూర్తిచేశారు.

సేవా మార్గంలో మరో కీలక బాధ్యత

రెడ్ క్రాస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించిన సభ్యులకు లయన్ డాక్టర్ జానకిరామ్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం తన వ్యక్తిగత విజయంగా కాకుండా మానవతా సేవలపై సభ్యులు, ప్రజలు ఉంచిన విశ్వాసానికి ప్రతీకగా భావిస్తున్నానని అన్నారు."పదవి నాకు గౌరవం కాదు.. మరింత సేవ చేసే బాధ్యత. రెడ్ క్రాస్ ద్వారా పేదలు, నిరుపేదలు, ఆపదలో ఉన్నవారు, అనాథలు, వృద్ధులు, రక్తం అవసరమైన వారు, విపత్తుల సమయంలో బాధితులకు మరింత విస్తృతంగా సేవలు అందించేందుకు కృషి చేస్తాను. సేవలోనే సంతృప్తి.. సేవలోనే ఆధ్యాత్మిక ఆనందం ఉంది" అని ఆయన పేర్కొన్నారు.

ఆధ్యాత్మికతతో కూడిన సేవా ప్రయాణం

జర్నలిజం రంగంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, లయన్స్ సేవా కార్యక్రమాల ద్వారా సామాజిక సేవలో తనదైన ముద్ర వేసుకున్న లయన్ డాక్టర్ జానకిరామ్ గౌడ్‌కు రెడ్ క్రాస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా లభించిన విజయం ఆయన సేవా ప్రస్థానంలో మరో మైలురాయిగా నిలిచింది.

"జీవితంలో సంపాదించినదానికంటే సమాజానికి తిరిగి ఇచ్చినదే నిజమైన సంపద" అనే భావనతో ముందుకు సాగుతున్న ఆయనకు రెడ్ క్రాస్ సభ్యులు అత్యధిక ఓట్లతో మద్దతు పలకడం విశేషంగా మారింది.

15 మంది సభ్యులకు ఘన సన్మానం

ఎన్నికల అనంతరం విజయం సాధించిన 15 మంది ఎగ్జిక్యూటివ్ సభ్యులను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా సభ్యులు పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు. రెడ్ క్రాస్ సేవలను జిల్లాలో మరింత విస్తరించేందుకు నూతన కమిటీ సమష్టిగా పనిచేయాలని పలువురు ఆకాంక్షించారు.

లయన్ డాక్టర్ జానకిరామ్ గౌడ్ విజయం పట్ల పలువురు ప్రముఖులు, సీనియర్ జర్నలిస్టులు, లయన్స్ సభ్యులు, రెడ్ క్రాస్ సభ్యులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

272 ఓట్ల ఘనత.. సేవా సంకల్పానికి ప్రజల ముద్ర!
రెడ్ క్రాస్ ఎన్నికల్లో ప్రథమ స్థానంలో నిలిచిన లయన్ డాక్టర్ జానకిరామ్ గౌడ్ విజయం.. ఒక ఎన్నికల ఫలితం మాత్రమే కాదు.. మానవతా సేవకు, నిబద్ధతకు, విశ్వాసానికి లభించిన ప్రజా మద్దతుగా పలువురు అభివర్ణిస్తున్నారు.

మతసామరస్యానికి ప్రతీకగా
దేవరకద్రలో గ్యార్మి వేడుకలు





-భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు
-సర్వమత సమ్మేళనంగా భారీ అన్నదాన కార్యక్రమం
-ముస్లిం సోదరుల సేవాభావాన్ని కొనియాడిన అధికారులు, స్థానికులు

దేవరకద్ర: అక్టోబర్ 4 మహా ప్రభ
దేవరకద్ర మున్సిపాలిటీలో పవిత్రమైన 'గ్యార్మి' (గ్యార్వీ షరీఫ్) వేడుకలను ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరుపుకున్నారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని మసీదుల్లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలు, భారీ అన్నదాన కార్యక్రమం స్థానికంగా మతసామరస్యానికి, సోదరభావానికి అద్దం పట్టాయి. ఆధ్యాత్మిక గురువుల పవిత్ర స్మృతిని తలచుకుంటూ నిర్వహించిన ఈ వేడుకలు పట్టణంలో భక్తిభావాన్ని ఇనుమడింపజేశాయి.

అల్లాహ్ కరుణ కోసం ప్రత్యేక ప్రార్థనలు..
గ్యార్మి పండుగ సందర్భంగా ఉదయం నుంచే ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున మసీదులు, దర్గాల వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్) ఆచరించారు. అల్లాహ్ కరుణాకటాక్షాలు, శాంతిసౌభాగ్యాలు ప్రజలందరికీ కలగాలని, దేశం సుభిక్షంగా ఉండాలని భక్తి ప్రపత్తులతో 'దువా' చేశారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రార్థన మందిరాలను విద్యుద్దీపాలు, రంగురంగుల పూలమాలలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అందరూ ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకోవడం చూపరులను ఆకట్టుకుంది.

ఆకలి తీర్చిన అన్నదానం.. వెల్లువెత్తిన ప్రశంసలు
ఆధ్యాత్మిక చింతనకే పరిమితం కాకుండా, సామాజిక బాధ్యతను చాటుతూ ముస్లిం సోదరులు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని (లంగర్) ఏర్పాటు చేశారు. "మానవ సేవే.. మాధవ సేవ" అన్న సూక్తిని ఆచరణలో చూపుతూ, పేదలు, బాటసారులు అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరికీ కడుపునిండా భోజనం పెట్టారు.
కులమతాలకు అతీతంగా స్థానిక ప్రజలు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఈ అన్నదానంలో పాల్గొని భోజనాన్ని స్వీకరించారు. పండుగ పూట ముస్లిం సోదరులు చూపిన ఈ సేవాదృక్పథం, సమతాభావం పట్ల అధికారులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ వారిపై ప్రశంసల జల్లు కురిపించారు.
మొత్తంగా దేవరకద్ర మున్సిపాలిటీలో జరిగిన ఈ గ్యార్మి వేడుకలు.. సర్వమతాల మధ్య ఉన్న ఐక్యతకు, గంగా-జమునా తెహజీబ్ (భిన్నత్వంలో ఏకత్వం) సంస్కృతికి సజీవ సాక్ష్యంగా నిలిచాయని చెప్పవచ్చు.

దేవరకొండ హనుమాన్ నగర్ 9వ వార్డు కరెంటు పనులు చేపట్టిన కౌన్సిలర్



దేవరకొండ డివిజన్ అక్టోబర్ 4 (మహాప్రభ)
దేవరకొండ పట్టణంలోని 9 వార్డ్ హనుమాన్ నగర్ లో కరెంట్ ట్రాన్స్ఫారం వద్ద కౌన్సిలర్స్ ముత్యాల రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కరెంటు ట్రాన్స్ఫారం వద్ద లో వోల్టేజ్ రావటం చేత కరెంటు ట్రాన్స్ఫారాన్ని మరమ్మతులు చేపట్టారు. కౌన్సిలర్ ముత్యాల రవికుమార్ యాదవ్ నేరుగా కరెంటు సిబ్బందితో చర్యలు.వారి వెంట మాజీ ఉపసర్పంచ్ ముదిగొండ సంజీవ... కరెంట్ లైన్ మెన్, మున్సిపల్ సిబ్బంది, గుండాల వెంకట్ యాదవ్, తదితరులు ఉన్నారు

జనసేన పార్టీ సీనియర్ నాయకుడు
చందు నాయక్ కు ఘన సన్మానం

దేవరకొండ అక్టోబర్ 4(మహాప్రభ)
చౌటుప్పల్ నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం పురస్కరించుకుని జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న కోర్ర చందు నాయక్‌కు ఘన సత్కారం నల్లగొండ జిల్లా క్రియాశీలక సభ్యత్వాలలో దేవరకొండకు ద్వితీయ స్థానంపట్టభద్రుల ఎన్‌రోల్‌మెంట్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ (పి. ఓ సి.)గా విశేష సేవలు త్వరలోనే చందు నాయక్‌కు పార్టీ పదవీ బాధ్యతలు: డాక్టర్ గడల శ్రీనివాసరావు ప్రకటన చౌటుప్పల్ పట్టణంలో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు కోర్ర చందు నాయక్ ని, మాజీ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ గడల శ్రీనివాసరావు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా జనసేన పార్టీ చేపట్టిన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గం జిల్లాలోనే రెండో స్థానంలో నిలవడంలో కోర్ర చందు



నాయక్ కీలక పాత్ర పోషించారు పవన్ కళ్యాణ్ ఆశయాలు, జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తూ, రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా దేవరకొండ నియోజకవర్గ పిఓసి (పి. ఓ.సి)గా పట్టభద్రుల ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియను శ్రద్ధతో ముందుకు నడిపిస్తున్నందుకు ఈ సత్కారం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ గడల శ్రీనివాసరావు మాట్లాడుతూ "జనసేన పార్టీ ఆశయాలను నమ్మి, మొదటినుంచీ పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తున్న కోర్ర చందు నాయక్ గారి కృషి ప్రశంసనీయం క్రియాశీలక సభ్యత్వాల్లోనూ, గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదులోనూ దేవరకొండ నియోజకవర్గాన్ని ముందంజలో ఉంచిన ఆయన సేవా నిరతికి గుర్తింపుగా, పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు త్వరలోనే వారికి కీలకమైన పదవీ బాధ్యతలు అప్పగించబోతున్నాం" అని తెలిపారు కోర్ర చందు నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో సన్మానించి, పార్టీలో తగిన గుర్తింపు ఇస్తున్న డాక్టర్ గడల శ్రీనివాసరావు కి మరియు జనసేన పార్టీ అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు శ్రీనివాసరావు ని ఎమ్మెల్సీగా గెలిపించుకోవడమే లక్ష్యంగా, పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు దేవరకొండ నియోజకవర్గంలో జనసేన పార్టీ జెండాను మరింత ఎత్తున ఎగురవేస్తానని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

రోస్టర్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే సవరించాలి



దేవరకొండ అక్టోబర్ 4 (మహాప్రభ)
మాలలకు జరుగుతున్న అన్యాయంపై ఠాగూర్ ఆడిటోరియంలో గల మెత్తిన బహుజన మేధావి, అంబేద్కరైట్, ప్రభుత్వ రిటైర్డ్ ప్రిన్సిపల్ డా. యేకుల రాజారావు పాల్గొని ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో ఆదివారం రోస్టర్ సవరణ విధానంపై మాల విద్యార్థి నిరుద్యోగ,ఉద్యోగుల సభ ఈ సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుండి బహుజన మేధావులు, ఉద్యోగులు, విద్యావేత్తలు, న్యాయవాదులు విద్యార్థులు ప్రజా సంఘాలు బీసీ సంఘ నాయకులు గిరిజన సంఘ నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.
ఈ సందర్భంగా ముఖ్య వక్తగా విచ్చేసిన బహుజన మేధావి, అంబేద్కరైట్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ యేకుల రాజారావు మాట్లాడుతూ..రోస్టర్ సవరణ పేరుతో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. రాజ్యాంగం కల్పించిన చట్టబద్ధమైన ప్రాతినిధ్యాన్ని కాలరాస్తున్నారు. ఇది సామాజిక న్యాయానికి వ్యతిరేకం. ఎస్సీ వర్గీకరణలో శాస్త్రీయత లోపించింది. మాలల జనాభా ప్రాతిపదికన న్యాయమైన వాటా దక్కడం లేదు. రోస్టర్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే సవరించి రోస్టర్ లో 1 నుండి 20 లోపు 2 మాలలకు కేటాయించాలని చట్టబద్ధంగా అమలు చేయాలి" అని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు మాలల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా జరుగుతున్న ఈ విధానంపై అందరూ రాష్ట్రంలో ఉన్న మాల ఉద్యోగస్తులు మాల మేధావులు మాల సంఘాలు ఏకమై మనకు రావాల్సిన రాజ్యాంగబద్ధంగా ప్రభుత్వం పోరాడాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మేధావులు, మాల మహానాడు డివిజన్ అధ్యక్షులు యేకుల సురేష్, దేవరకొండ నియోజకవర్గం మాల మహానాడు అధ్యక్షులు చంద్రమౌళి, గోకమల్ల ఆంజనేయులు, నారిమల్ల భాస్కర్, మేకల చెన్నయ్య, శీను, చేపూరి మురళి గండి మల్ల సుగ్రీవులు, రాష్ట్రంలోని పలువురు మేధావులు,సంఘాల నాయకులు, ఓయూ విద్యార్థి సంఘాల నాయకులు, మేధావులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

మతసామరస్యానికి ప్రతీకగా తూప్రాన్‌లో గ్యార్మి వేడుకలు

- భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు
-సర్వమత సమ్మేళనంగా భారీ అన్నదాన కార్యక్రమం
-ముస్లిం సోదరుల సేవాభావాన్ని కొనియాడిన అధికారులు, స్థానికులు

తూప్రాన్ అక్టోబర్ 4,(మహాప్రభ)
తూప్రాన్,మున్సిపాలిటీలో పవిత్రమైన 'గ్యార్మి' (గ్యార్వీ షరీఫ్) వేడుకలను ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరుపుకున్నారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకునిదర్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలు, భారీ అన్నదాన కార్యక్రమం స్థానికంగా మతసామరస్యానికి, సోదరభావానికి అద్దం పట్టాయి. ఆధ్యాత్మిక గురువుల పవిత్ర స్మృతిని తలచుకుంటూ నిర్వహించిన ఈ వేడుకలు పట్టణంలో భక్తిభావాన్ని ఇనుమడింపజేశాయి.
అల్లాహ్ కరుణ కోసం ప్రత్యేక ప్రార్థనలు..
గ్యార్మి పండుగ సందర్భంగా శనివారం నాడుపండుగ



జరుపుకున్నారురాత్రి.నుంచే ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున మసీదులు, దర్గాల వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్) ఆచరించారు. అల్లాహ్ కరుణాకటాక్షాలు, శాంతిసౌభాగ్యాలు ప్రజలందరికీ కలగాలని, దేశం సుభిక్షంగా ఉండాలని భక్తి ప్రపత్తులతో 'దువా' చేశారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రార్థన మందిరాలను విద్యుద్దీపాలు, రంగురంగుల పూలమాలలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అందరూ ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకోవడం చూపరులను ఆకట్టుకుంది.
ఆకలి తీర్చిన అన్నదానం.. వెల్లువెత్తిన ప్రశంసలు
ఆధ్యాత్మిక చింతనకే పరిమితం కాకుండా, సామాజిక బాధ్యతను చాటుతూ ముస్లిం సోదరులు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని (లంగర్) ఏర్పాటు చేశారు. "మానవ సేవే.. మాధవ సేవ" అన్న సూక్తిని ఆచరణలో చూపుతూ, పేదలు, బాటసారులు అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరికీ కడుపునిండా భోజనం పెట్టారు. కులమతాలకు అతీతంగా స్థానిక ప్రజలు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఈ అన్నదానంలో పాల్గొని భోజనాన్ని స్వీకరించారు. పండుగ పూట ముస్లిం సోదరులు చూపిన ఈ సేవాదృక్పథం, సమతాభావం పట్ల అధికారులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ వారిపై ప్రశంసల జల్లు కురిపించారు. మొత్తంగా తూప్రాన్ మున్సిపాలిటీలో జరిగిన ఈ గ్యార్మి వేడుకలు.. సర్వమతాల మధ్య ఉన్న ఐక్యతకు, గంగా-జమునా తెహజీబ్ (భిన్నత్వంలో ఏకత్వం) సంస్కృతికి సజీవ సాక్ష్యంగా నిలిచాయని చెప్పవచ్చు.

అట్టహాసంగా క్రీడా మైదానంలో సహారా యూత్ విజయం



పాపన్నపేట, అక్టోబర్ 4 : (మహా ప్రభ)
పాపన్నపేట మండల కేంద్రం లోని జడ్పీ క్రీడా మైదానంలో యువసేన యూత్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన క్రికెట్ పోటీలు ఆదివారం ముగిసాయి. ఈ పోటీల్లో పాపన్నపేటకు చెందిన ఏడు జట్లు పాల్గొనగా సహారా యూత్ విజేతగా నిలిచి మొదటి బహుమతి గెలుపొందింది. రెండవ బహుమతి హనుమాన్ యూత్ కైవసం చేసుకుంది. రెండు రోజులపాటు జరిగిన యువజన క్రికెట్ పోటీలు ఉత్కంఠ భరితంగా కొనసాగాయి. ఇందులో విజేతలుగా నిలిచిన వారికి దసరా ఉత్సవాల ముగింపు సందర్భంగా దుర్గామాత నిమజ్జనం రోజున శ్రీ సాయి ట్రేడర్స్ తరఫున ధాత్రిక సురేష్ బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు వెల్లడించారు.

కంచె పనులు అడ్డుకున్న లద్నాపూర్ గ్రామస్తులు

సింగరేణి భూ నిర్వాసితుల ప్రజానాయకుడు బర్ల శ్రీనివాస్

రామగిరి, అక్టోబర్ 4 మహా ప్రభ
లద్నాపూర్ గ్రామంలో సింగరేణి యాజమాన్యం గ్రామానికి కేటాయించిన పోచమ్మ తల్లి గుడి,గ్రామంలోని పిల్లలు ఆడుకోవడానికి కేటాయించిన క్రీడా ప్రాంగణం,అలాగే గ్రామంలో ఉపాధి కోసం ఏర్పాటు చేసిన నర్సరీ ఉండగా గ్రామస్తులకు,పక్కన నివాసం ఉంటున్న వాళ్లకు ఎటువంటి సమాచారం లేకుండ వాటిని లోపట సింగరేణి హద్దులు వేసుకొని చుట్టూ సింగరేణి వాళ్లు కంచె వేసి వాళ్ళ హద్దులోకి తీసుకోవడం ఆ ప్రాంతంలో ఉన్న ఇండ్ల కాంపౌండ్ గోడలు సింగరేణి



డోజర్ తో కూలగొట్టడంతో ఎటువంటి సమాచారం లేకుండా సింగరేణి అధికారులు చేస్తున్న పనులను సింగరేణి భూ నిర్వాసితుల ప్రజానాయకుడు బర్ల శ్రీనివాస్,లద్నాపూర్ ఫస్ట్ వార్డ్ మెంబర్ చిప్ప లావణ్య సతీష్,వార్డు ప్రజలు,గ్రామస్తులు,భూ నిర్వాసితులు సింగరేణి అధికారులను డోజర్ పనులను అడ్డుకొని గ్రామానికి కేటాయించిన స్థలంలో సింగరేణి ఎటువంటి కంచె పనులు చేయవద్దని గ్రామ దేవత అయిన పోచమ్మ తల్లి గుడికి పిల్లలు ఆడుకోవడానికి క్రీడ ప్రగాణం,నర్సరీ స్థలం గ్రామానికి సంబంధించిందని తాము గ్రామానికి సంబంధించిన వందల వేల ఎకరాలు భూములు ఇల్లు సర్వస్వం సింగరేణి తీసుకొని అన్ని విధాల నష్టం చేసిందని గ్రామ అవసరాల కోసం అప్పటి అధికారులు కేటాయించిన సింగరేణి స్థలాన్ని స్వాధీనం కోసం సింగరేణి అధికారులు ప్రయత్నం చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని,అలా కాదని పనులు చేస్తే కచ్చితంగా గ్రామస్తులు అందరం కలిసి అడ్డుకుంటామని పేర్కొన్నారు.

అర్షద్ నిఖా వేడుకకు మహ్మద్ సాధిఖ్



దేవరకద్ర నియోజకవర్గం అక్టోబర్ 4 మహా ప్రభ

దేవరకద్ర: మద్దూర్ మండలం దుప్పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నేత మహ్మద్ అర్షద్ నిఖా వేడుక ఆదివారం మహబూబ్‌నగర్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు బీఆర్ఎస్ రాష్ట్ర మైనారిటీ నేత మహ్మద్ సాధిఖ్, దేవరకద్ర బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ జెట్టి నర్సింహారెడ్డి, శ్రీశ్రీశ్రీ కురుమూర్తి దేవస్థానం మాజీ చైర్మన్ రాధాకృష్ణరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వధూవరులను ఆశీర్వదించిన నేతలు.. అర్షద్ కుటుంబ సభ్యులకు షాదీ ముబారక్ తెలిపారు. మహ్మద్ సాధిఖ్ మాట్లాడుతూ.. వివాహ బంధం ఎంతో గొప్పదని, భార్యాభర్తలు జీవితాంతం కలసిమెలసి జీవించడమే మన సంస్కృతి, సంప్రదాయాలకు నిదర్శనమని అన్నారు. వేడుకకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆప్తులు, మిత్రులు, బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులకు శు భాకాంక్షలు తెలిపారు.

మేదరి సంఘ భవన ప్రారంభోత్సవానికి ఈటలకు ఆహ్వానం

-ఆహ్వాన పత్రిక అందజేసిన మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కొంటు ముకుందం



హైదరాబాద్,అక్టోబర్ 4 మహా ప్రభ

: మేడ్చల్ జిల్లా షామీర్‌పేటలో నవంబర్‌లో ప్రారంభించనున్న మేదరి(మహేంద్ర) సంఘ భవనం రెండో అంతస్తు ప్రారంభోత్సవానికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను సంఘం నాయకులు ఆహ్వానించారు. మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కొంటు ముకుందం ఆధ్వర్యంలో షామీర్‌పేటలోని ఎంపీ నివాసానికి వెళ్లి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సంజయ్ కిరణ్, కోశాధికారి మాదాగంగాధర్, ప్రచార కార్యదర్శి కనికరం వీరేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పాతకోటి దేవరాజు, కీసర మండల నాయకుడు సూరెనేడ గోవర్ధన్, గజులరామారం మండల అధ్యక్షుడు పులి రాజేందర్, ఆల్వాల్ మండల నాయకులు పోలేపల్లి నాగరాజు, సైభా పవన్, యువజన అధ్యక్షుడు గుడిమల మధు, కార్యదర్శి గుడిమల బాలరాజు, కోశాధికారి పులి రాజు, ఫ్లవర్ డెకరేషన్ అధ్యక్షుడు గుడిమల గోవిందు తదితరులు పాల్గొన్నారు.

పాషా కు బాల్య స్నేహితుల సన్మానం



/మెట్ పల్లి అక్టోబర్ 4 మహా ప్రభ

ఇటీవల కాంగ్రెస్ పార్టీ జగి త్యాల జిల్లా ప్రధాన కార్య దర్శిగా నియమితులైన మ హమ్మద్ ఖుతుబోద్దీన్ పా షా ను తన బాల్య స్నేహి తులు ఘనంగా సన్మానిం చారు.ఆదివారం పట్టణంలో ని ఓ ఫంక్షన్ హాల్ సన్మాన కార్యక్రమం నిర్వహించి పా షా ను పూలమాలలతో శా లువాతో సన్మానించి శుభా కాంక్షలు తెలిపారు.పాషా మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి పార్టీతో పాటు ప్రజల కు సేవ చేయాలని ఆకాంక్షిం చారు చిన్ననాటి స్నేహితు డు ఉన్నత పదవులు చేప ట్టడం పట్ల సంబరాలు చేసు కున్నారు వారు ప్రత్యేకంగా బాల్య మిత్రునికి సహకరిం చిన వారందరికీ పేరుపేరు నా ధన్యవాదాలు తెలిపా రు.ఈ కార్యక్రమంలో స య్యద్ రిజ్వాన్,హుస్సేన్ అబ్దుల్, అలీమ్ పాషా, షేక్ సాదక్, హుస్సేన్ మహమ్మ ద్, యూనుస్,షేక్ సాజిద్, పాషా, మహమ్మద్ ముస్తాక్, షేక్ రఫీ ఉల్లా, షేక్ హాజీ, మహమ్మద్ లతీఫ్,మహ మ్మద్ అసద్, మహమ్మద్ ష ఫీ,మహమ్మద్ ఖుదూస్, త దితరులు పాల్గొన్నారు

సి ఎమ్ ఆర్ ఎఫ్ పేదలకు వరం



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 4 మహా ప్రభ

రంగారెడ్డి జిల్లా అధిబట్ల మన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటుంది అని నిరూపిస్తూ నాయకులు ఎమ్మెల్యే మర్రెడ్డి రంగారెడ్డి సహాయంతో ఈ రోజు మన ఆదిభట్ల డివిజన్ -55 GHMCలోని ఆదిభట్ల డివిజన్ –55 ప్రెసిడెంట్ పల్లె రజినీకాంత్ గౌడ్ పల్లె సాయి బాబా గారు, జమ్మ రాజు నర్సింహా, కోరే నర్సింహా , నీరుడి నర్సింహా , రమేష్ మరియు పల్లె శ్రీకాంత్ గౌడ్ , నీరుడి బాలరాజ్ కలసి కడల శ్రీశైలం కి 43,000 రూపాయల క ఎమ్ ఆర్ ఎఫ్ చెక్ అందజేశారు.

రెడ్ క్రాస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా లయన్ డాక్టర్ జానకిరామ్ గౌడ్ ఘన విజయం

-272 ఓట్లతో ప్రథమ స్థానం.. సేవకు ప్రజల ఆశీర్వాదమే బలం

-మానవ సేవే మాధవ సేవగా రెడ్ క్రాస్ ద్వారా మరింత విస్తృత సేవలకు సంకల్పం

-19 మంది పోటీ.. 15 మంది విజయం.. గెలుపొందిన సభ్యులకు ఘన సన్మానం



మెదక్, అక్టోబర్ 4.(మహాప్రభ)

‘మానవ సేవే మాధవ సేవ.. ఆపదలో ఉన్న మనిషికి అండగా నిలవడమే నిజమైన ఆధ్యాత్మికత” అనే సేవా భావనతో ముందుకు సాగుతున్న సీనియర్ జర్నలిస్ట్, లయన్ డాక్టర్ సి.ఆర్. జానకిరామ్ గౌడ్ మెదక్ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా అత్యధిక భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఆదివారం ప్రశాంత వాతావరణంలో జరిగిన ఎన్నికల్లో ఆయనకు 272 ఓట్లు లభించగా, పోటీ చేసిన అభ్యర్థుల్లో ప్రథమ స్థానంలో నిలిచి తిరుగులేని విజయాన్ని నమోదు చేశారు. ఎన్నికల అధికారి, మెదక్ ఆర్డీవో డాక్టర్ కె. రమాదేవి సమక్షంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. మొత్తం 688 మంది ఓటర్లకు గాను 295 ఓట్లు పోలవగా, అందులో 22 ఓట్లు చెల్లనివిగా తేలాయి. చెల్లుబాటు అయిన 273 ఓట్లలో 272 ఓట్లు లయన్ డాక్టర్ జానకిరామ్ గౌడ్‌కు రావడం ఆయనపై రెడ్ క్రాస్ సభ్యులు ఉంచిన అపారమైన నమ్మకానికి నిదర్శనంగా నిలిచింది. మొత్తం 19 మంది అభ్యర్థులు పోటీ చేయగా 15 మంది ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా విజయం సాధించారు. అనంతరం ఎన్నికల అధికారి సమక్షంలో జిల్లా కమిటీకి సంబంధించిన చైర్మన్, వైస్ చైర్మన్, ట్రెజరర్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తదితర పదవులకు ఎన్నికల ప్రక్రియ పూర్తిచేశారు.

సేవా మార్గంలో మరో కీలక బాధ్యత

రెడ్ క్రాస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించిన సభ్యులకు లయన్ డాక్టర్ జానకిరామ్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం తన వ్యక్తిగత విజయంగా కాకుండా మానవతా సేవలపై సభ్యులు, ప్రజలు ఉంచిన విశ్వాసానికి ప్రతీకగా భావిస్తున్నానని అన్నారు.

“పదవి నాకు గౌరవం కాదు.. మరింత సేవ చేసే బాధ్యత. రెడ్ క్రాస్ ద్వారా పేదలు, నిరుపేదలు, ఆపదలో ఉన్నవారు, అనాథలు, వృద్ధులు, రక్తం అవసరమైన వారు, విపత్తుల సమయంలో బాధితులకు మరింత విస్తృతంగా సేవలు అందించేందుకు కృషి చేస్తాను. సేవలోనే సంతృప్తి.. సేవలోనే ఆధ్యాత్మిక ఆనందం ఉంది” అని ఆయన పేర్కొన్నారు.

ఆధ్యాత్మికతతో కూడిన సేవా ప్రయాణం

జర్నలిజం రంగంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, లయన్స్ సేవా కార్యక్రమాల ద్వారా సామాజిక సేవలో తనదైన ముద్ర వేసుకున్న లయన్ డాక్టర్ జానకిరామ్ గౌడ్‌కు రెడ్ క్రాస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా లభించిన విజయం ఆయన సేవా ప్రస్థానంలో మరో మైలురాయిగా నిలిచింది.

“జీవితంలో సంపాదించినదానికంటే సమాజానికి తిరిగి ఇచ్చినదే నిజమైన సంపద” అనే భావనతో ముందుకు సాగుతున్న ఆయనకు రెడ్ క్రాస్ సభ్యులు అత్యధిక ఓట్లతో మద్దతు పలకడం విశేషంగా మారింది.

15 మంది సభ్యులకు ఘన సన్మానం

ఎన్నికల అనంతరం విజయం సాధించిన 15 మంది ఎగ్జిక్యూటివ్ సభ్యులను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా సభ్యులు పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు. రెడ్ క్రాస్ సేవలను జిల్లాలో మరింత విస్తరించేందుకు నూతన కమిటీ సమష్టిగా పనిచేయాలని పలువురు ఆకాంక్షించారు. లయన్ డాక్టర్ జానకిరామ్ గౌడ్ విజయం పట్ల పలువురు ప్రముఖులు, సీనియర్ జర్నలిస్టులు, లయన్స్ సభ్యులు, రెడ్ క్రాస్ సభ్యులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

272 ఓట్ల ఘనత.. సేవా సంకల్పానికి ప్రజల ముద్ర!

రెడ్ క్రాస్ ఎన్నికల్లో ప్రథమ స్థానంలో నిలిచిన లయన్ డాక్టర్ జానకిరామ్ గౌడ్ విజయం.. ఒక ఎన్నికల ఫలితం మాత్రమే కాదు.. మానవతా సేవకు, నిబద్ధతకు, విశ్వాసానికి లభించిన ప్రజా మద్దతుగా పలువురు అభివర్ణిస్తున్నారు.

ఏకగ్రీవంగా జీనుగురాల మత్స్య సహకార సంఘం నూతన పాలకవర్గం

-అధ్యక్షుడిగా జి.వి.నాగరాజు, ఉపాధ్యక్షుడిగా పి.రామచంద్రయ్యల ఎంపిక

-పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించాలని నాయకుల పిలుపు



దేవరకద్ర అక్టోబర్ 4 మహా ప్రభ

దేవరకద్ర మండలం జీనుగురాల గ్రామంలో ముదిరాజ్ మత్స్య సహకార సంఘం నూతన పాలకవర్గ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఏకగ్రీవంగా ముగిశాయి. దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు, గ్రామ సర్పంచ్ నాగమ్మ సాయిలు, ఉప సర్పంచ్ నరహరి, ఎన్నికల అధికారి శ్రీనివాసులు పర్యవేక్షణలో ఈ ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు సమన్వయంతో వ్యవహరించి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం విశేషం.

నూతన కార్యవర్గం ఇదే..

ముదిరాజ్ మత్స్య సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా జి.వి.నాగరాజు, ఉపాధ్యక్షుడిగా పి.రామచంద్రయ్య, సెక్రెటరీగా గరిగంటి రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే పాలకవర్గ డైరెక్టర్లుగా పి.మన్నెంకొండ, గరిగంటి రవి, సుంకరి శాంతన్న, గరిగంటి అంజమ్మ, గిరమోని ఆంజనేయులు, గరిగంటి చెట్లలోల సాయన్నలను సభ్యులు ఎన్నుకున్నారు.

అర్హులందరికీ పథకాలు అందాలి..

నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శి మరియు డైరెక్టర్లను మాజీ ప్రజాప్రతినిధులు, కుల సంఘం పెద్దలు పూలమాలలతో సత్కరించి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. నూతన పాలకవర్గం తమపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. ప్రభుత్వపరంగా మత్స్యకారులకు వస్తున్న సంక్షేమ పథకాలను, రాయితీలను పార్టీలకు అతీతంగా ముదిరాజ్ కులస్తులకు, బడుగు బలహీన వర్గాలకు చెందిన నిరుపేద కుటుంబాలకు పారదర్శకంగా అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తిరుపతయ్య ముదిరాజ్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు లక్ష్మీనారాయణ ముదిరాజ్, గూలకొండ నరహరి, మత్స్య సహకార సంఘం మాజీ అధ్యక్షులు కోరుకొండ కురుమూర్తి, గౌరవ కుల సంఘం పెద్దలు గరిగంటి అంజన్న, గూరకొండ రవిశంకర్, బండ్రవల్లి నరసింహ, జి.హరికృష్ణలతో పాటు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్ర ప్రగతి రథసారథి ‘జీఎంఆర్’..

-వెయ్యి రోజుల్లో నియోజకవర్గానికి రూ.1000 కోట్లు

-పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరగని అభివృద్ధి.. వెయ్యి రోజుల్లో చేసి చూపించాం

-కనిమెట్టలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి

-గ్రామ అభివృద్ధికి పెద్దపీట.. వాల్మీకి కమ్యూనిటీ హాల్‌కు రూ.5 లక్షల మంజూరు



కొత్తకోట (దేవరకద్ర నియోజకవర్గం): అక్టోబర్ 4 మహా ప్రభ

దేవరకద్ర నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ఏకైక ధ్యేయంగా అడుగులు వేస్తున్న స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) ప్రగతి పనుల్లో వేగం పెంచారు. ప్రజా సమస్యల పరిష్కారమే అజెండాగా నిరంతరం శ్రమిస్తున్న ఆయన.. కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు లాంఛనంగా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సభలో ఎమ్మెల్యే జీఎంఆర్ పాల్గొని దిశానిర్దేశం చేశారు. కనిమెట్ట గ్రామ రూపురేఖలు మార్చేందుకు తన వంతుగా పూర్తి స్థాయి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా, ప్రజల వాస్తవ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పక్కా ప్రణాళికతో గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. గ్రామస్తుల చిరకాల కోరికను మన్నిస్తూ.. వాల్మీకి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తక్షణమే రూ. 5 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించి ప్రజల హర్షధ్వానాల మధ్య వారి మన్ననలు పొందారు. పదేళ్లలో చేయలేనిది.. వెయ్యి రోజుల్లో చేసి చూపించాం..

రాష్ట్రంలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకిచ్చిన మాట ప్రకారం.. ఒక్కొక్క హామీని నెరవేర్చుకుంటూ ప్రజా సంక్షేమానికి, రాష్ట్రాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే జీఎంఆర్ స్పష్టం చేశారు. “గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిస్సారంగా మారిన నియోజకవర్గంలో వారు చేయలేని అభివృద్ధిని, కేవలం వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో మేము చేసి చూపించాం” అని ఆయన సగర్వంగా ప్రకటించారు. ఈ వెయ్యి రోజుల వ్యవధిలోనే దేవరకద్ర నియోజకవర్గానికి ఏకంగా రూ. 1,000 కోట్లకు పైగా నిధులు మంజూరు చేయించి, నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని విధంగా అంతులేని అభివృద్ధి పనులకు నాంది పలికామని వివరించారు. కనిమెట్ట గ్రామ అభివృద్ధితో పాటు దేవరకద్ర నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు విరామం లేకుండా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే జీఎంఆర్ తెలిపారు. నిరంతరం ప్రజల సంక్షేమం, ప్రగతి కోసం పరితపిస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి, తనకు ప్రజల ఆశీస్సులు, దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని, అండగా నిలవాలని ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు



ఓబెన్ రోర్ ఈవీ‌ఓ అమ్మకాలలో సరికొత్త రికార్డు

భారత్‌లో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలకు ఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో ఓబెన్ ఎలక్ట్రిక్ సంస్థ అమ్మకాలలో సరికొత్త రికార్డును నమోదు చేసింది. 2026 సెప్టెంబర్ నెలలో కంపెనీకి చెందిన 1,417 ఎలక్ట్రిక్ మోటార్‌సైకిళ్లు రిజిస్టర్ అయ్యాయి. సంస్థ ఇప్పటివరకు సాధించిన అత్యధిక నెలవారీ విక్రయాలుగా ఇవి నిలిచాయి. ముఖ్యంగా ఓబెన్ రోర్ ఈవీ‌ఓ మోడల్ అందిస్తున్న ప్రయాణ సామర్థ్యం, ఛార్జింగ్ సదుపాయాలు, సాంకేతిక ఫీచర్లు వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతున్న తరుణంలో బ్యాటరీ పనితీరు, ప్రయాణ పరిధి, ఛార్జింగ్ సమయం కొనుగోలుదారులకు కీలకంగా మారాయి. ఈ నేపథ్యంలో ఓబెన్ రోర్ ఈవీ‌ఓ ఒక్కసారి ఛార్జింగ్‌తో 180 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలదని కంపెనీ పేర్కొంటోంది. రోజువారీ ప్రయాణాలతో పాటు



నగరాల్లో రాకపోకలకు అనువుగా ఉండేలా ఈ మోడల్‌ను రూపొందించారు. బ్యాటరీ విషయంలోనూ ఈ బైక్ ప్రత్యేకతను చాటుకుంటోంది. బ్యాటరీపై ఎనిమిదేళ్ల వారంటీ అందించడం వినియోగదారులకు అదనపు భరోసానిస్తుంది. వేగంగా ఛార్జింగ్ చేసుకునే సదుపాయం ద్వారా సుమారు 90 నిమిషాల్లో బ్యాటరీని 80 శాతం వరకు ఛార్జ్ చేయవచ్చని అందించిన వివరాలు సూచిస్తున్నాయి. దీంతో ఛార్జింగ్ కోసం ఎక్కువ సమయం కేటాయించాల్సిన అవసరం తగ్గనుంది. స్మార్ట్ ఫీచర్లు, భద్రతా వ్యవస్థలను కూడా ఈ మోటార్‌సైకిల్‌లో అందిస్తున్నారు. ఆధునిక సాంకేతికతతో కూడిన ఫీచర్లు, మెరుగైన వినియోగ అనుభవం కోరుకునే వారిని లక్ష్యంగా చేసుకుని ఈ మోడల్‌ను మార్కెట్లోకి తీసుకొచ్చారు. దీని ధర సుమారు రూ.1.10 లక్షల నుంచి రూ.1.49 లక్షల వరకు ఉంది. అయితే వేరియంట్, మార్కెట్, ఇతర ఛార్జీల ఆధారంగా తుది ధరలో మార్పులు ఉండవచ్చు.ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన రంగంలో పోటీ పెరుగుతున్న సమయంలో ఓబెన్ ఎలక్ట్రిక్ సాధించిన ఈ విక్రయాల రికార్డు సంస్థకు కీలక పరిణామంగా నిలిచింది. రాబోయే రోజుల్లోనూ వినియోగదారుల ఆదరణ కొనసాగితే కంపెనీ అమ్మకాలు మరింత పెరిగే అవకాశం ఉంది.

బిజినెస్

మారుతి కార్లపై పండుగ ఆఫర్లు

-రూ.1.36 లక్షల వరకు డిస్కౌంట్
--అక్టోబర్ నెలలో ప్రత్యేక రాయితీలు
-నెక్సా షోరూంలలో పలు మోడళ్లపై బెనిఫిట్స్
-గ్రాండ్ విటారాపై అత్యధికంగా రూ.1.36 లక్షల తగ్గింపు
-డెల్టా పెట్రోల్ వెర్షన్‌పై రూ.1.26 లక్షల ప్రయోజనం
-ఈ-విటారాపై రూ.95 వేల వరకు రాయితీ
-ఎక్స్‌ఎల్6పై రూ.61 వేలు, జిన్నీపై రూ.35 వేల తగ్గింపు
-ఫ్రాంక్స్‌పై రూ.27,100 వరకు డిస్కౌంట్



న్యూఢిల్లీ,

పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రముఖ కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకీ వినియోగదారులకు శుభవార్త అందించింది. అక్టోబర్ నెలలో నెక్సా షోరూంలలో విక్రయించే పలు కార్ల మోడళ్లపై రూ.1.36 లక్షల వరకు రాయితీలు ప్రకటించింది. నగదు తగ్గింపు, ఎక్స్చేంజ్ బోనస్, లాయల్టీ ప్రయోజనాలను కలిపి ఈ ఆఫర్లను అందిస్తోంది. ఈ ఆఫర్లలో గ్రాండ్ విటారాపై అత్యధికంగా రూ.1.36 లక్షల వరకు తగ్గింపు లభించనుంది. డెల్టా పెట్రోల్ వెర్షన్‌పై రూ.1.26 లక్షల వరకు ప్రయోజనాలు అందిస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. దీంతో ఈ మోడళ్లను కొనుగోలు చేయాలనుకునే వారికి పండుగ సీజన్‌లో కొంత ఆదా చేసుకునే అవకాశం లభించనుంది. ఇతర మోడళ్లపైనా మారుతి సుజుకీ ఆకర్షణీయమైన రాయితీలను అందిస్తోంది. ఎక్స్‌ఎల్6పై రూ.61 వేల వరకు, జిన్నీ మోడల్‌పై రూ.35 వేల వరకు తగ్గింపు ప్రకటించింది. ఎలక్ట్రిక్ వాహనం ఈ-విటారాపై రూ.95 వేల వరకు ప్రయోజనాలు అందిస్తోంది. ఫ్రాంక్స్ మోడల్‌పై రూ.27,100 వరకు డిస్కౌంట్ లభించనుంది.నగదు తగ్గింపులతో పాటు పాత కారును మార్పిడి చేసుకునే వారికి ఎక్స్చేంజ్ బోనస్, అర్హులైన వినియోగదారులకు లాయల్టీ ప్రయోజనాలు వర్తించనున్నాయి. అయితే మోడల్, వేరియంట్, నగరం, డీలర్ నిబంధనలను బట్టి అసలు రాయితీ మారవచ్చు. కారు కొనుగోలు చేయాలనుకునేవారు సమీప నెక్సా షోరూంలో పూర్తి వివరాలు తెలుసుకోవడం మంచిది.

ఈఎంఐలు కట్టేవారికి షాక్.. వడ్డీ రేట్లు పెరిగే ఛాన్స్!

-రెపో రేటు పెంచే యోచనలో ఆర్‌బీఐ?
-అక్టోబర్ ద్రవ్యపరపతి సమీక్షపై ఉత్కంఠ
-0.25 శాతం పెంపు ఉండొచ్చని నిపుణుల అంచనా
-ప్రస్తుతం 5.25 శాతంగా రెపో రేటు
-పశ్చిమాసియా ఉద్రిక్తతలతో పెరుగుతున్న ఇంధన ధరలు
-ద్రవ్యోల్బణంపై ఆందోళనతో వడ్డీ రేట్ల పెంపు చర్చ
-పెరిగే అవకాశం ఉన్న గృహ, వాహన రుణాల ఈఎంఐలు
-ప్రస్తుత రేట్లనే కొనసాగించే అవకాశమూ ఉందంటున్న నిపుణులు

న్యూఢిల్లీ:

రుణాలు తీసుకున్న వారికి త్వరలో ఈఎంఐల భారం పెరిగే అవకాశం ఉందా? భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) అక్టోబర్ ద్రవ్యపరపతి విధాన సమీక్ష నేపథ్యంలో ఈ ప్రశ్న ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రస్తుతమున్న రెపో రేటును 0.25 శాతం పెంచే అవకాశం ఉందని కొందరు ఆర్థిక నిపుణులు, బ్యాంకర్లు అంచనా వేస్తున్నారు. అయితే వడ్డీ రేట్ల పెంపుపై ఇంకా స్పష్టత లేదు. ప్రస్తుత రేట్లనే కొనసాగించే అవకాశమూ ఉందని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఆర్‌బీఐ రెపో రేటు



5.25 శాతంగా ఉంది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లలో ఇంధనం, ఇతర ముడి సరుకుల ధరలు పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు భావిస్తున్నారు. దీనివల్ల దేశంలో ద్రవ్యోల్బణం పెరిగే అవకాశాలపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని ఆర్‌బీఐ వడ్డీ రేట్లపై నిర్ణయం తీసుకోవచ్చని అంచనా వేస్తున్నారు.

పెరిగితే ఈఎంఐలపై ప్రభావం

ఒకవేళ ఆర్‌బీఐ రెపో రేటును పెంచితే, దానితో అనుసంధానమైన గృహ రుణాలు, వాహన రుణాలపై వడ్డీ రేట్లు పెరిగే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ఫ్లోటింగ్ వడ్డీ రేటుతో రుణాలు తీసుకున్నవారిపై ప్రభావం పడొచ్చు. బ్యాంకులు తమ రుణ వడ్డీ రేట్లను సవరించినప్పుడు నెలవారీ వాయిదా (ఈఎంఐ) పెరగవచ్చు లేదా రుణ చెల్లింపు కాలపరిమితి పొడిగించవచ్చు. దీంతో ఇప్పటికే రుణాలు చెల్లిస్తున్న కుటుంబాల నెలవారీ బడ్జెట్‌పై అదనపు భారం పడే అవకాశముంది. అయితే రెపో రేటు పెంపు తప్పనిసరిగా ఉంటుందని చెప్పలేమని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ద్రవ్యోల్బణం పూర్తిగా డిమాండ్ ఆధారంగా పెరుగుతున్న పరిస్థితి లేదని, అందువల్ల ఆర్‌బీఐ ప్రస్తుత వడ్డీ రేట్లనే కొనసాగించే అవకాశాన్ని కూడా కొట్టిపారేయలేమని అభిప్రాయపడుతున్నారు. అంతర్జాతీయ పరిణామాలు, ఇంధన ధరలు, దేశీయ ద్రవ్యోల్బణ పరిస్థితులు, ఆర్థిక వృద్ధి వంటి అంశాలను పరిశీలించిన తర్వాతే ఆర్‌బీఐ నిర్ణయం తీసుకోనుంది. అధికారిక ప్రకటన వెలువడే వరకు రెపో రేటులో మార్పు ఉంటుందా లేదా అన్నది స్పష్టమయ్యే అవకాశం లేదు. అందువల్ల రుణగ్రహీతలు ఈఎంఐలు పెరుగుతాయని ముందుగానే నిర్ధారించుకోకుండా, ఆర్‌బీఐ నిర్ణయం కోసం వేచి చూడాల్సి ఉంటుంది.

ధోనీ సలహాతోనే భారత్‌ను ఓడించా!

మూడో వన్డేలో షాయ్ హోప్ అజేయ శతకం
162 పరుగులతో విండీస్‌కు చిరస్మరణీయ విజయం
వైట్‌వాష్ నుంచి తప్పించుకున్న వెస్టిండీస్
ధోనీ సూచనలే తనకు ఎంతో ఉపయోగపడ్డాయన్న హోప్
చివరి వరకు క్రీజులో నిలవాలని ధోనీ సలహా
లక్ష్యాన్ని క్రమంగా తగ్గించుకుంటూ ఆడాలని సూచన
స్లో ఓవర్ రేటు కూడా కలిసొచ్చిందన్న విండీస్ కెప్టెన్
అక్టోబర్ 6 నుంచి భారత్‌తో టీ20 సిరీస్



వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హోప్ అద్భుత బ్యాటింగ్‌తో భారత జట్టుకు షాక్ ఇచ్చాడు. మూడో వన్డేలో అజేయ శతకంతో జట్టును విజయతీరాలకు చేర్చి వైట్‌వాష్ ముప్పు నుంచి తప్పించాడు. భారత బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ 162 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన హోప్‌పై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. మ్యాచ్ అనంతరం మాట్లాడిన అతడు.. భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ ఇచ్చిన సలహాలే తన విజయానికి కీలకమని వెల్లడించాడు. వరుసగా రెండు వన్డేల్లో ఓటమిపాలైన వెస్టిండీస్ మూడో మ్యాచ్‌లో అద్భుతంగా పుంజుకుంది. ఛండీగఢ్‌లో జరిగిన ఈ పోరులో హోప్ బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో జట్టుకు విజయాన్ని అందించాడు. క్రీజులో పాతుకుపోయి వికెట్ కాపాడుకుంటూనే అవసరమైన సమయంలో వేగంగా పరుగులు సాధించాడు. ఇన్నింగ్స్ చివరి దశలో గేర్ మార్చి బౌండరీలతో విరుచుకుపడ్డాడు. అతడి బ్యాటింగ్ వ్యూహం భారత బౌలర్లకు సవాలుగా మారింది. ఇటీవల భారీ స్కోర్లతో రాణించడానికి కారణమేంటని అడిగిన ప్రశ్నకు హోప్ ధోనీతో జరిగిన సంభాషణను గుర్తుచేసుకున్నాడు. 'ఒకసారి ధోనీతో మాట్లాడే అవకాశం వచ్చింది. నువ్వు అనుకుంటున్నదానికంటే ఎక్కువ సమయం నీకు ఉంటుంది. కాబట్టి మ్యాచ్ చివరి ఫలితం గురించి అతిగా ఆలోచించవద్దు. క్రీజులో నిలబడి పరుగులు సాధించు. నీదైన శైలిలో లక్ష్యాన్ని క్రమంగా తగ్గించుకుంటూ వెళ్లు. చివరి దశలో బౌండరీలపై దృష్టి పెట్టు' అని ధోనీ సూచించినట్లు హోప్ తెలిపాడు. ఆ మాటలు తనలో ఆత్మవిశ్వాసాన్ని పెంచాయని పేర్కొన్నాడు. ఈ మ్యాచ్‌లో భారత జట్టు స్లో ఓవర్ రేటు కూడా తమకు అనుకూలంగా మారిందని హోప్ వివరించాడు. టీమిండియా నిర్ణీత సమయానికి ఎన్ని ఓవర్లు వెనుకబడిందో గమనించానని చెప్పాడు. దీంతో ఫీల్డింగ్ పరిమితుల కారణంగా వలయంలో ఐదుగురు ఫీల్డర్లు మాత్రమే ఉండే అవకాశం ఉందని అంచనా వేసినట్లు తెలిపాడు. ఆ పరిస్థితిని సద్వినియోగం చేసుకుని చివరి ఓవర్లలో బౌండరీలు సాధించానని వెల్లడించాడు. మూడు వన్డేల సిరీస్‌లో హోప్ నిలకడైన ప్రదర్శన చేశాడు. 112.09 స్ట్రయిక్‌రేటుతో రెండు శతకాల సాయంతో మొత్తం 278 పరుగులు సాధించాడు. ముఖ్యంగా నిర్ణయాత్మక సందర్భాల్లో బాధ్యత తీసుకుంటూ జట్టును ముందుండి నడిపించాడు. వన్డే సిరీస్‌లో ఆకట్టుకున్న వెస్టిండీస్.. అక్టోబర్ 6 నుంచి భారత్‌తో టీ20 సిరీస్‌లో తలపడనుంది.

స్పోర్ట్స్

వెండితో మెరిసిన అంతిమ్..

- భారత్ ఖాతాలో 85 పతకాలు!
-ఆసియా క్రీడల్లో రజతం సాధించిన అంతిమ్ పంఘాల్
-మహిళల 53 కిలోల ఫైనల్లో 1-9తో ఓటమి
-జపాన్ రెజ్లర్ మొయి కియూ చేతిలో పరాజయం
-ఆరంభం నుంచే వెనుకబడిన భారత రెజ్లర్
-ఆసియాడ్‌లో అంతిమ్‌కు మరో పతకం
-అంతకుముందు కాంస్యం గెలిచిన దీపక్ పూనియా
-భారత రెజ్లర్ల ఖాతాలో రజతం, కాంస్యం
-పతకాల వేటలో కొనసాగిన భారత క్రీడాకారులు



ఆసియా క్రీడల్లో భారత ఫ్రీస్టయిల్ రెజ్లర్లు పతకాలతో మెరిశారు. శనివారం పురుషుల 97 కిలోల విభాగంలో దీపక్ పూనియా కాంస్య పతకం సాధించగా.. మహిళల 53 కిలోల విభాగంలో అంతిమ్ పంఘాల్ రజతంతో సత్తా చాటింది. అయితే ఫైనల్లో విజయం సాధించలేకపోవడంతో స్వర్ణ పతకాన్ని చేజార్చుకుంది. మహిళల 53 కిలోల ఫైనల్లో అంతిమ్ పంఘాల్ జపాన్ రెజ్లర్ మొయి కియూతో తలపడింది. మ్యాచ్ ఆరంభం నుంచే ప్రత్యర్థి ఆధిపత్యం ప్రదర్శించింది. అంతిమ్ పుంజుకునేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. ఏకపక్షంగా సాగిన పోరులో 1-9 తేడాతో ఓటమి చవిచూసింది. దీంతో రజత పతకంతో సరిపెట్టుకుంది. గత ఆసియా క్రీడల్లో కాంస్య పతకం సాధించిన అంతిమ్.. ఈసారి రజతంతో మెరుగైన ప్రదర్శన నమోదు చేసింది. స్వర్ణం సాధించాలన్న లక్ష్యం నెరవేరకపోయినా మరోసారి పతకం గెలిచి భారత ఖాతాలో చేరింది. అంతకుముందు దీపక్ పూనియా కాంస్య పతకంతో మెరిశాడు. ఈ విజయాలతో భారత రెజ్లర్లు ఆసియా క్రీడల్లో తమ పోరాటాన్ని పతకాలతో ముగించారు. భారత బృందం మొత్తం 85 పతకాలు సాధించినట్లు అందించిన సమాచారం పేర్కొంటోంది. అయితే పతకాల సంఖ్య, విభజనకు సంబంధించిన వివరాలను ప్రచురణకు ముందు అధికారిక పట్టికతో సరిపోల్చుకోవాలి.

ముకేశ్ వికెట్ల వేట.. రెస్టాఫ్ ఇండియాదే ఇరానీ కప్!

-ఇరానీ కప్ ఫైనల్లో జమ్ము కశ్మీర్‌పై ఘన విజయం
-167 పరుగుల తేడాతో ప్రత్యర్థి జట్టు చిత్తు
-ఎనిమిది వికెట్లతో చెలరేగిన ముకేశ్ కుమార్
-రెండో ఇన్నింగ్స్‌లో స్మరణ్ రవిచంద్రన్ శతకం
-అర్ధ శతకంతో శుభారంభం అందించిన సనత్ సాంగ్వన్
-రిషభ్ పంత్ సారథ్యంలో రెస్టాఫ్ ఇండియాకు టైటిల్
-111 పరుగులకే కుప్పకూలిన జమ్ము కశ్మీర్
-రికార్డు స్థాయిలో 30వసారి విజేతగా రెస్టాఫ్ ఇండియా



దేశవాళీ క్రికెట్‌లో రెస్టాఫ్ ఇండియా మరోసారి తన ఆధిపత్యాన్ని చాటుకుంది. ఇరానీ కప్ 2026-27 ఫైనల్లో రిషభ్ పంత్ సారథ్యంలోని రెస్టాఫ్ ఇండియా జట్టు జమ్ము కశ్మీర్‌పై 167 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో రికార్డు స్థాయిలో 30వసారి ఇరానీ కప్‌ను సొంతం చేసుకుంది. పేసర్ ముకేశ్ కుమార్ ప్రత్యర్థి బ్యాటర్లను వణికిస్తూ ఎనిమిది వికెట్లు పడగొట్టగా.. స్మరణ్ రవిచంద్రన్ శతకంతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. భారత వన్డే జట్టులో చోటు కోల్పోయిన వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ దేశవాళీ క్రికెట్‌లో తన సారథ్య పటిమను నిరూపించుకున్నాడు. ఆటగాడిగా దూకుడైన బ్యాటింగ్‌తో గుర్తింపు తెచ్చుకున్న పంత్.. ఈసారి కెప్టెన్‌గా రెస్టాఫ్ ఇండియాకు టైటిల్ అందించాడు. ఇరానీ కప్ ఫైనల్లో జట్టును ముందుండి నడిపించి విజేతగా నిలిపాడు. తద్వారా ఇరానీ కప్‌ను గెలిచిన రెండో వికెట్ కీపర్ కెప్టెన్‌గా గుర్తింపు సాధించాడు. రెస్టాఫ్ ఇండియా రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటర్లు సమష్టిగా రాణించారు. ఓపెనర్ సనత్ సాంగ్వన్ 55 పరుగులతో అర్ధ శతకం సాధించి జట్టుకు శుభారంభం అందించాడు. మరోవైపు స్మరణ్ రవిచంద్రన్ అద్భుతంగా బ్యాటింగ్ చేస్తూ 135 పరుగులతో భారీ శతకం నమోదు చేశాడు. అతడి ఇన్నింగ్స్‌తో రెస్టాఫ్ ఇండియా ప్రత్యర్థి ముందు 279 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. కీలక సమయంలో జట్టు స్కోరును పెంచడంలో స్మరణ్ కీలకంగా నిలిచాడు. 279 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన జమ్ము కశ్మీర్ జట్టుకు ముకేశ్ కుమార్ చుక్కలు చూపించాడు. పదునైన పేస్, కచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్‌తో ప్రత్యర్థి బ్యాటర్లపై ఒత్తిడి పెంచాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్లు పడగొట్టి జమ్ము కశ్మీర్ బ్యాటింగ్ వెన్నెముకను విరిచాడు. తొలి ఇన్నింగ్స్‌లోనూ రెండు వికెట్లు తీసిన ముకేశ్.. మ్యాచ్‌లో మొత్తం ఎనిమిది వికెట్లతో సత్తా చాటాడు. ముకేశ్ ధాటికి జమ్ము కశ్మీర్ బ్యాటింగ్ ఆర్డర్ కుప్పకూలింది. లక్ష్య ఛేదనలో తడబడిన ఆ జట్టు 111 పరుగులకే ఆలౌటైంది. దీంతో రెస్టాఫ్ ఇండియా 167 పరుగుల భారీ ఆధిక్యంతో విజయాన్ని అందుకుంది. బౌలింగ్‌లో ముకేశ్ మెరుపులు మెరిపించగా.. బ్యాటింగ్‌లో స్మరణ్ శతకం జట్టుకు బలంగా నిలిచింది. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్న రెస్టాఫ్ ఇండియా మరోసారి ఇరానీ కప్‌ను కైవసం చేసుకుంది. కీలక ఇన్నింగ్స్ ఆడిన స్మరణ్ రవిచంద్రన్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును అందుకున్నాడు.



నెట్టింటిని షేక్ చేస్తోన్న భాగ్య శ్రీ బోర్సే


మిస్టర్ బచ్చన్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది భాగ్య శ్రీ బోర్సే.. ఆ తర్వాత కింగ్ డమ్, ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాల్లో నటించగా.. ఈ మూవీస్ ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయలేకపోయాయి. చివరగా అఖిల్ అక్కినేనితో కలిసి నటించిన లెనిన్ ఈ బ్యూటీకి మంచి విజయాన్ని అందించింది. సంప్రదాయ దుస్తుల్లో, ట్రెండీ కాస్ట్యూమ్స్‌లో అయినా కెమెరాకు ఫోజులిచ్చిందంటే ఈ భామ లుక్స్ కు ఫిదా అవ్వాల్సిందే.భాగ్య శ్రీ బోర్సే తాజా స్టైలిష్ క్యాజువల్ లుక్‌కు సంబంధించిన ఫొటోలను నెట్టింట పోస్ట్ చేసింది. బ్లూ డెనిమ్, మినీ స్కర్ట్‌లో ట్రెండీ టచ్ ఇస్తూ కెమెరాకు ఫోజులిచ్చింది. హెరిటేజ్ బిల్డింగ్, తాటి చెట్ల ముందు కూర్చొని దిగిన స్టిల్స్ కుర్రకారుకు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది.



‘వారణాసి’లో అదిరిపోయే యాక్షన్ సీక్వెన్స్..

- మహేష్ కోసం భారీ సెట్!

దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్‌స్టార్ మహేష్ బాబు కలయికలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం ‘వారణాసి’ పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. ప్రస్తుతం చిత్రీకరణ శరవేగంగా కొనసాగుతుండగా.. సినిమాలోని కీలక యాక్షన్ సన్నివేశాల కోసం భారీ స్థాయిలో సన్నాహాలు జరుగుతున్నట్లు సమాచారం. ‘వారణాసి’లోని ఓ ప్రత్యేక యాక్షన్ సీక్వెన్స్ కోసం రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ సెట్‌ను నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సెట్‌లో మహేష్ బాబుతో పాటు సినిమాలోని ఇతర ప్రధాన పాత్రలపై కీలక యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నట్లు సమాచారం. ఈ పోరాట ఘట్టాలు ఇప్పటివరకు రాజమౌళి తెరకెక్కించిన యాక్షన్ సన్నివేశాలకు భిన్నంగా, మరింత భారీగా, వైల్డ్‌గా ఉండనున్నాయని చిత్ర వర్గాల్లో టాక్ వినిపిస్తోంది.మహేష్ బాబు ఈ సినిమాలో రుద్ర అనే పాత్రలో కనిపించనున్నారు. అలాగే శ్రీరాముడి పాత్రలోనూ ఆయన ద్విపాత్రాభినయం చేస్తున్నట్లు సమాచారం. ప్రియాంక చోప్రా మందాకిని పాత్రలో నటిస్తుండగా.. ఈ చిత్రంలో ఆమె పాత్ర కూడా కథలో కీలకంగా ఉండనుందని తెలుస్తోంది. ఇక సినిమాకు సంగీతం అందిస్తున్న ఎం.ఎం. కీరవాణి ఇప్పటికే నేపథ్య సంగీతం పనులను ప్రారంభించినట్లు సమాచారం. రాజమౌళి సినిమాల్లో బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌కు ఉండే ప్రాధాన్యత దృష్ట్యా ‘వారణాసి’లో కీరవాణి సంగీతం మరో ప్రధాన ఆకర్షణగా నిలిచే అవకాశం ఉంది. ‘వారణాసి’ని అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమా నిర్మాణ వ్యయం రూ.1300 కోట్లకు పైగానే ఉంటుందని టాక్ వినిపిస్తోంది. కె.ఎల్. నారాయణ, ఎస్.ఎస్. కార్తికేయ సంయుక్తంగా ఈ భారీ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. కథ, కథనాన్ని విజయేంద్ర ప్రసాద్ రూపొందిస్తుండగా.. దేవా కట్టా సంభాషణలు అందిస్తున్నారు. భారీ స్థాయి నిర్మాణ విలువలు, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన యాక్షన్ సన్నివేశాలు, స్టార్ నటీనటుల కలయికతో ‘వారణాసి’పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి.ఇప్పటికే విడుదలైన టీజర్‌కు దేశవ్యాప్తంగా మంచి స్పందన రావడంతో.. సినిమాలోని తదుపరి అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా మహేష్ బాబు--రాజమౌళి కలయికలో తెరకెక్కుతున్న ఈ భారీ యాక్షన్ సీక్వెన్స్ ఎలా ఉండబోతుందోననే ఆసక్తి నెలకొంది.



బిగ్‌బాస్ జోలికి వెళ్లేది లేదు.. మరోసారి హోస్ట్‌గా కనిపించనంటూ క్లారిటీ!

తెలుగు బుల్లితెరపై అత్యంత పాపులర్ రియాలిటీ షోలలో బిగ్‌బాస్‌కు ప్రత్యేక స్థానం ఉంది. ప్రతి సీజన్‌లోనూ కంటెస్టెంట్ల ఆటతీరు, గొడవలు, ఎలిమినేషన్లు, వీకెండ్ ఎపిసోడ్స్ ఇలా ఏదో ఒక అంశం చర్చనీయాంశంగా మారుతూనే ఉంటుంది. అయితే ఈ షోతో అనుబంధం ఉన్న కొందరు సెలబ్రిటీల వ్యాఖ్యలు కూడా అప్పుడప్పుడు ఆసక్తిని రేకెత్తిస్తుంటాయి. తాజాగా నేచురల్ స్టార్ నాని చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చకు దారితీశాయి. తెలుగు బిగ్‌బాస్ తొలి సీజన్‌కు ఎన్టీఆర్ హోస్ట్‌గా వ్యవహరించగా.. రెండో సీజన్ బాధ్యతలను నాని చేపట్టారు. అప్పటికే హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నాని.. తన సహజమైన శైలితో షోను నడిపించారు. కంటెస్టెంట్లతో నేరుగా మాట్లాడటం, వారి ఆటతీరుపై అభిప్రాయాలు చెప్పడం, తనదైన టైమింగ్‌తో ఎపిసోడ్స్‌ను రక్తికట్టించడం ద్వారా ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.అయితే అదే సమయంలో నాని కొన్ని విమర్శలను కూడా ఎదుర్కొన్నారు. ముఖ్యంగా కొందరు కంటెస్టెంట్లకు నాని అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. కౌశల్ అభిమానుల నుంచి కూడా నానికి తీవ్ర స్థాయిలో ట్రోలింగ్ ఎదురైన విషయం అప్పట్లో హాట్‌టాపిక్‌గా మారింది. బిగ్‌బాస్ వంటి రియాలిటీ షోకు హోస్ట్‌గా వ్యవహరించడం సినిమాల్లో నటించడంతో పోలిస్తే పూర్తిగా భిన్నమైన అనుభవమని నాని గతంలోనే తెలుసుకున్నారు. ఒక సినిమాలో హీరో పాత్రకు ప్రేక్షకులు స్పందించే తీరు వేరు.. కానీ బిగ్‌బాస్‌లో హోస్ట్‌గా ఉన్నప్పుడు ప్రతి కంటెస్టెంట్ అభిమానుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఆ షో తనకు ఎన్నో విషయాలు నేర్పిందని తెలిపారు. అయితే ప్రస్తుతం తన పూర్తి దృష్టి సినిమాలపైనే ఉందని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. నటుడిగా ప్రేక్షకులను అలరించడమే తనకు ఎక్కువగా ఇష్టమని, రియాలిటీ షో హోస్టింగ్ మళ్లీ చేయడం తనకు అంతగా ఆసక్తి లేదనే సంకేతాలు ఇచ్చారు. నాని వ్యాఖ్యలను బట్టి చూస్తే.. భవిష్యత్తులో మరోసారి బిగ్‌బాస్ హోస్ట్‌గా కనిపించే అవకాశాలు తక్కువగానే ఉన్నట్లు అర్థమవుతోంది. బిగ్‌బాస్ సీజన్ 2లో హోస్ట్‌గా తనకు ఎదురైన అనుభవం, వచ్చిన ట్రోలింగ్ కూడా ఆయన నిర్ణయంపై ప్రభావం చూపినట్లు తెలుస్తోంది. అయితే నాని హోస్టింగ్‌ను గుర్తు చేసుకుంటున్న బిగ్‌బాస్ అభిమానులు మాత్రం ఆయన మరోసారి షోలోకి రావాలని కోరుకుంటున్నారు. నాని తన సహజమైన శైలిలో సీజన్ 2ను నడిపించిన విధానం ఇప్పటికీ ప్రేక్షకులకు గుర్తుండిపోయింది. ప్రస్తుతం నాని చేసిన తాజా వ్యాఖ్యలు మరోసారి ఆ సీజన్ జ్ఞాపకాలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నాయి.



రఫ్ లుక్‌లో శర్వానంద్.. అదిరిపోయే యాక్షన్‌తో ‘భోగి’ టీజర్



యువ కథానాయకుడు శర్వానంద్ నటిస్తున్న తాజా చిత్రం ‘భోగి’ పై ఆసక్తి పెరుగుతోంది. సంపత్ నంది దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్ర టీజర్ తాజాగా విడుదలై ఆకట్టుకుంటోంది. పచ్చి పల్లెటూరి వాతావరణం, రక్తపాతం, తీవ్రమైన యాక్షన్ సన్నివేశాలు, బలమైన భావోద్వేగాలతో టీజర్ సినిమాపై అంచనాలను పెంచింది.1960ల కాలం నేపథ్యంలో తెలంగాణ--మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో కథ సాగనున్నట్లు టీజర్ ద్వారా తెలుస్తోంది. అప్పటి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న భూస్వామ్య వ్యవస్థ, అణచివేత, హింస, సామాన్య ప్రజల కష్టాలను కథలో ప్రధానంగా చూపించినట్లు కనిపిస్తోంది. ఈ సినిమాలో శర్వానంద్ కమ్మరి గంగ అనే పాత్రలో కనిపించనున్నారు. వృత్తిరీత్యా కమ్మరిగా జీవించే గంగ.. తన గ్రామాన్ని గుప్పిట్లో పెట్టుకున్న శక్తివంతమైన వ్యక్తులకు ఎదురు తిరిగే పరిస్థితుల్లోకి వెళ్తాడు. టీజర్‌లో శర్వానంద్ పూర్తిగా రఫ్ లుక్‌లో కనిపిస్తూ తనదైన నటనతో ఆకట్టుకున్నారు. ముఖ్యంగా ఆయన చెప్పే సంభాషణలు పాత్రలోని తీవ్రతను స్పష్టంగా చూపిస్తున్నాయి.గ్రామస్తుల కష్టాలు, శారీరక శ్రమ, పోలీసులతో ఘర్షణలు, అణచివేతకు వ్యతిరేకంగా గంగ చేసే పోరాటం వంటి అంశాలను టీజర్‌లో చూపించారు. పల్లెటూరి నేపథ్యం, జానపద అంశాలు, మట్టి వాసనను ప్రతిబింబించే దృశ్యాలతో పాటు రక్తపాతంతో కూడిన యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రత్యేకమైన వాతావరణాన్ని తీసుకొచ్చాయి. అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి ఈ చిత్రంలో కథానాయికలుగా నటిస్తున్నారు. గంగ జీవితంలో ఎదురయ్యే పరిస్థితులు, అతడి పోరాటం ఎలాంటి మలుపులు తీసుకుంటుందనే ఆసక్తిని టీజర్ కలిగిస్తోంది. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కేకే రాధామోహన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. టీజర్‌లో కనిపించిన గ్రామీణ నేపథ్యం, శర్వానంద్ రఫ్ అవతారం, యాక్షన్ సన్నివేశాలు సినిమాపై అంచనాలను మరింత పెంచుతున్నాయి. ‘భోగి’ చిత్రం నవంబర్ 12, 2026న థియేటర్లలో విడుదల కానుంది. శర్వానంద్‌ను ఇంతకుముందెన్నడూ చూడని రీతిలో చూపిస్తున్న ఈ సినిమా ప్రేక్షకులను ఏ స్థాయిలో ఆకట్టుకుంటుందో చూడాలి.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com